నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 4-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి : 31 సంచిక : 2 పేజీలు : 6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికీ అందం

స్నేహమ్మే ప్రాణమ్మని
స్నేహమ్మే శాశ్వతమని చెడని దటంచున్
స్నేహమ్మే తీయనిదని
స్నేహితు లందరికి నేను చేతు ప్రణతులన్

(ఆగష్టు 4 ప్రపంచ స్నేహ దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

మంచి చెడుకు ఒక్కటే
మంత్రం వల్లించినట్లు
విమర్శల్లో రాజనీతి
విజ్ఞత లోపించే తిట్లు
అధికార విపక్షాల్లో
ఆత్మస్తుతి పరనింద
నేడు ఎవరు స్వచ్ఛమైన
నలుపులేని గురువింద

-వేల్పుల నారాయణ
9440433475

ఇండస్ట్రీస్‌తో భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు.. మంత్రి సీతక్క

ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
ఈనెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు
రెవెన్యూ శాఖ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
మైలారం గుట్టపై ఇండస్ట్రియల్ పార్క్ కు శంకుస్థాపన
ప్రజల ఇచ్చిన వాగ్దానాలను కట్టుబడి ప్రభుత్వం ఉంది..
మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
-బాధ్యత ఎక్కడ విస్మరించలేదు

వరంగల్, ఆగష్టు 3 :ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు, నిరుద్యోగులు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్యలు అన్నారు. శనివారం భూపాలపల్లి పర్యటనకు వచ్చిన మంత్రులు ముందుగా జయశంకర్ జిల్లా గణపురం మండలం గాంధీనగర్ మైలారం గుట్టపై 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూపాలపల్లి, వర్ధన్నపేట శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో మంత్రులు మాట్లాడారు.

ఇండస్ట్రియల్ పార్క్ తో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు.. మంత్రి సీతక్క

భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడంతో భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. ములుగులో కూడా ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగం కోసం తెలంగాణ ఉద్యమం అని చెప్పి గత బీ.ఆర్.ఎస్ పది సంవత్సరాలుగా ఒక్క నోటిఫికేన్ ఇవ్వలేదన్నారు. ధరణి తెచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని, సీఎం రేవంత్ రెడ్డి భూమాతను భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్నా రన్నారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామ న్నారు స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రుణ మాఫీ జరిగిందన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఓకే సారి రెండు లక్షల రుణ మాఫీ చేశామ న్నారు. భూపాలపల్లి అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని, వెనుక బడ్డ ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి సీతక్క తెలిపారు.

ప్రజల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజల దీవెనలతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ల లాగ జోడెడ్ల లాగా సాగుతున్నాయన్నారు. పేదోడి ఆలోచనకు అనుగుణంగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కాబోతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను తూచా తప్పకుండా అమలుచేస్తూ ఇందిరమ్మ రాజ్యం చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్సు రెన్స్,విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులు గా చేస్తుందన్నారు. శాసన సభ్యులు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తాం అన్నారు.

ఈనెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇల్లు యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి 10 సంవత్సరాలలో కేవలం 1.50 లక్షల ఇల్లు మాత్రమే కట్టిందని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం మొదటి విడత లోన్ 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందన్నారు. ప్రజల దీవెనలతో ఉన్న ఈ ప్రభుత్వంపై మీ ప్రేమాభిమానం ఉండాలన్నారు. శ్రీధర్ బాబు మంచి నిర్ణయం తీసుకొని ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి చూపించారన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పేరు ఎత్తలేదు.. రాష్ట్రానికి న్యాయంగా రావాలసిన నిధుల గురించి బీజేపీ తొండాట ఆడుతుందన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా ఇందిరమ్మ రాజ్యంలో హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

ప్రజల ఇచ్చిన వాగ్దానాలను కట్టుబడి ప్రభుత్వం ఉంది బాధ్యత ఎక్కడ విస్మరించలేదు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తమ బాధ్యతల్లో భాగంగా ఎక్కడ కూడా విస్మరించకుండా 7 నెలల నుండి ఒక్క అడుగు తరువాత ఒక్క అడుగు వేస్తూ అభివృద్ధి చేస్తున్నామని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉంది. భూపాలపల్లి జిల్లాలో రెండు బ్యారేజీల ఉన్నాయి. గత ప్రభుత్వంలో వాటి ద్వారా భూపాలపల్లి, మంథని నియోజకవర్గానికి ఒక్క ఎకరమైనా నీరందించారా అన్నారు. అశాస్త్రీయ బద్ధంగా బ్యారేజి కడితే కుంగిపోవడం మీరందరూ చూశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేశారు అని మాట్లాడుతున్నారు. డిసెంబర్ 7 తేదీన ప్రమాణ స్వీకారం చేసి అధికారులను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం క్యాబినెట్ ముందుకు సాగింది. 9వ తేదీన మహిళలకు ఉచిత బసు ఏర్పాటు చేశామన్నారు. 63 కోట్ల ప్రయాణాలు మహిళా సోదరి మణులు చేశారు. మంత్రి సీతక్క ,సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షలాది కారులను చేస్తా అంటే ప్రతి పక్షాలు నవ్వారు. కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభులు గా చేర్చి మహిళాను లక్షయధికారులు చేయడానికి ప్రణాలికలు రూపొందించారు. శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డాడన్నారు.కలెక్టర్ తో మాట్లాడి భూమి ఏర్పాటు చేసి నన్ను సంప్రదిం చారన్నారు. ఎమ్మెల్యే సంకల్పం తో మేము శంకుస్థాపన చేసి నిరుద్యోగ లకు ఉద్యోగ కల్పన జరుగుతుం దన్నారు. 200 పరిశ్రమలను ఏర్పాటుకు చేస్తాం మొట్టమొదటి పరిశ్రమ శంకుస్థాపన చేస్తామన్నారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా సాఫ్ట్ వేరే కంపెనీలు కావాలని కోరుతున్నా రు. ఐటీ నిపుణులతో సంప్రదించి కార్య కారణ చేస్తామన్నారు. సీతక్క,సత్తన్న , నా నియోజక వర్గం ల వెనుకబడిన ప్రాంతం ఈ ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని మేము 6 గ్యరేంటీలు చెప్పినం మేం ముందుకు పోతున్నామన్నారు.ప్రతి నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇల్లు త్వరలో ఇవ్వబోతునామన్నారు.రైతులకు 31 వేల కోట్ల రూపాయలు రెండు విడతలలో ఋణ మాఫీ చేసి లక్ష,లక్ష యాభై వేల రూపాయల ఋణ మాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎలాంటి కార్యక్రమా లు చేపట్ట లేదు. ధరణి నీ ప్రక్షాళన చేస్తామని చెప్పం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రక్షాళన చేస్తున్నామన్నారు. నాయకుల చుట్టూ, అధికారుల చుట్టూ రైతులు తిరగకుండా చూస్తామన్నారు.

పార్టీల వారీగా మీడియా చీలిపోవడం విచారకరం

- హర్యానా శాసనసభాపతి ధ్యాన్ చంద్ గుప్తా !
ఐ.జే. యూ. జాతీయ కౌన్సిల్‌సమావేశాల ప్రారంభం!

మాట్లాడుతున్నఅసెంబ్లీ స్పీకర్ గ్యాన్చంద్ గుప్త

పంచకుల , (చండీఘర్ , హర్యానా) ఆగస్టు 3:దేశంలో మీడియా పార్టీల వారీగా చీలిపోవడం విచారకరమని , దాంతో ప్రజలకు పూర్తి సమాచారం అందటంలేదని హర్యానా శాసనసభాపతి ధ్యాన్ చంద్ గుప్తా విచారం వ్యక్తం చేశారు.

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ.జే.యూ) జాతీయ కౌన్సిల్ సమావేశాల ప్రారంభ సదస్సులో స్పీకర్ ధ్యాన్ చంద్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హర్యానా రాష్ట్రం పంచకుల నగరం ఒకటో సెక్టార్ లోని పి.డబ్ల్యూ.డి. విశ్రాంతి గృహ సమావేశ మందిరంలో రెండురోజుల కౌన్సిల్ సమావేశాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. సమావేశాలకు చండీఘర్ హర్యానా జర్నలిస్ట్ యూనియన్ ఆతిథ్యం ఇచ్చింది. ప్రారంభ సభకు ఐ.జే.యు. జాతీయ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథి ధ్యాన్ చంద్ గుప్తా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా కీలక భూమిక పోషిస్తున్నదని , ప్రభుత్వాలు సవ్యంగా నడవటానికి మీడియా ఇచ్చే సమాచారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా విస్తరించినప్పటికీ ప్రింట్ మీడియా ప్రాధాన్యత తగ్గలేదని, ప్రజలకు సమాచారం ఇవ్వడంలో ప్రింట్ మీడియాకు ఇంకా సామర్థ్యం ఉందని అన్నారు. దేశంలో వస్తున్న మార్పుల గురించి అభివృద్ధి గురించి ప్రజలకు సమాచారం ఇవ్వడంలో ప్రింట్ మీడియా కృషి చాలా ఉందని అన్నారు.

ఇటీవల కాలంలో ఫేక్ న్యూస్ ప్రమాదం పెరగడం బాధాకరమని అన్నారు. నంచలనాలు అవసరమేనని అయితే దాని పేరుతో నిర్ధారణ కాని వార్తలు ఇవ్వడం, అవాస్తవాలు ప్రచారం చేయడం సమంజసం కాదని ధ్యాన్ చంద్ గుప్తా అభిప్రాయ పడ్డారు.ప్రతికూల, అనుకూల వార్తలు ఇవ్వడం ఆయా సంస్థల విధానం కావచ్చునని , అయితే వార్తల్లో వాస్తవాలు, సమతుల్యత అవసరమని ఆయన స్పష్టం చేశారు. చండీఘర్ హర్యానా జర్నలిస్ట్ యూనియన్ నాయకులతో తనకున్న చిరకాల అనుబంధాన్ని ఆయన గుర్తుచేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఉంటుందని అన్నారు.

సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్న చండీఘర్ హర్యానా జర్నలిస్ట్ యూనియన్ కు ఆయన ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.సమావేశంలో అతిథిగా పాల్గొన్న హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి మీడియా సలహాదారు రాజీవ్ జైట్లీ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి హర్యానా ప్రభుత్వం సానుకూలంగా ఉందని , యూనియన్ తమ దృష్టికి తెచ్చిన సమస్యలపై ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని , ఒక నెలరోజుల వ్యవధిలో అవి పరిష్కారం కాగలవని భరోసా ఇచ్చారు.

దేశంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు మీడియా స్థితిగతులపై కూడా యూనియన్ దృష్టి సారించాలని రాజీవ్ జైట్లీ విజ్ఞప్తి చేశారు.సమాచార ప్రపంచంలో తీవ్రమైన మార్పులు వచ్చిన నేపథ్యంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. సాంకేతికత , కృత్రిమ మేధ ప్రవేశించడంతో సమాచార ప్రసార మాధ్యమాలలో సాంకేతిక నైపుణ్యాలు పెరగడం మంచి పరిణామమన్నారు. ఒకప్పుడు మూడుగంటల సమాచారాన్ని ఓపిగ్గా వినేతరం ఉండేదని , ప్రస్తుతం ముప్పై సెకన్ల సమాచారం మాత్రమే వినే తరం వచ్చిందని అన్నారు.ముప్పై సెకన్ల తరానికి మూడుగంటల సమాచారం ఇవ్వడం అతి పెద్ద సవాలని రాజీవ్ జైట్లీ అన్నారు. దాంతో సమాచారాన్ని వినోదంతో మేళవించాల్సిన పరిస్థితి తలెత్తిందని రాజీవ్ జైట్లీ వివరించారు.ఆ క్రమంలో పాత్రికేయులు సృజనాత్మక స్వేచ్ఛ తీసుకుంటున్నారని ఆయన అన్నారు.అయితే సృజనాత్మక స్వేచ్ఛ పేరిట పలు సందర్భాల్లో వాస్తవాలు వక్రీకరణకు గురవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వాస్తవాలకు , వక్రీకరణలకు మధ్య చాలా అగాధం ఉంటోందని , దాన్ని అధిగమించడం జర్నలిజానికి పెద్ద సవాలుగా మారిందని అన్నారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ దీనిపై దృష్టి సారించాలని కోరారు.వృత్తిలో అనుభవం , పరిణతి కలిగిన సీనియర్ పాత్రికేయులతో , సాంకేతిక నైపుణ్యాలు కలిగిన యువతతో యూనియన్ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి తప్పుడు సమాచార వ్యాప్తిని అరికట్టడానికి ప్రయత్నం చేయాలని సూచించారు.తప్పుడు సమాచారంపై వివరణలు ఇచ్చే యాప్ ను రూపొందించాలని సూచించారు.ఐ.జే.యు. జాతీయ అధ్యక్షుడు కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని రద్దు చేసి తెచ్చిన లేబర్ కోడ్ వల్ల జర్నలిస్టుల వృత్తి భద్రత , వేతన భద్రత ప్రమాదంలో పడ్డాయని , జర్నలిస్టులకు దేశంలో ఉన్న కొద్దిపాటి హక్కులు కూడా పోయాయని వివరించారు.వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. హర్యానా ప్రభుత్వ ప్రచార సలహాదారు తరుణ్ భండారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియాను నాలుగో స్థంభంగా పరిగణిస్తారని , మీడియా ప్రజల గొంతుకగా నిలవాలని అన్నారు. ప్రభుత్వాల వల్ల జరిగే తప్పులను , పొరపాట్లను ఎత్తి చూపించే బాధ్యత మీడియాపైనే ఉందని అన్నారు. పాత్రికేయులకు పది లక్షల రూపాయల ప్రమాద బీమాను సొంతంగా చండీఘర్ హర్యానా జర్నలిస్ట్ యూనియన్ అమలు చేయడం హర్షణీయమని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ చేస్తున్న ప్రయత్నాలకు తాము సహకరిస్తామని తరుణ్ భండారి హామీ ఇచ్చారు.సమావేశాల ప్రారంభంలో చండీఘర్ హర్యానా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు రామ్ సింగ్ బ్రార్ స్వాగతం పలికారు. సమావేశంలో ఐజేయూ సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్.ఎన్. సిన్హా, దేవులపల్లి అమర్ , హర్యానా యూనియన్ చైర్మన్ బల్వంత్ తక్షి , చండీఘడ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నళినీ ఆచార్య , ఐజేయు జాతీయ కార్యదర్శి బల్ బీర్ సింగ్ ఝూండు , తదితరులు ప్రారంభ సభలో మాట్లాడారు. యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఎ. మాజిద్ , జాతీయ ఉపాధ్యక్షులు అమర్ మోహన్ ప్రసాద్, జాతీయ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి, డి.ఎన్.ఆర్. సుభాష్, డి.సోమసుందర్ తదితరులు వేదికపై ఉన్నారు.దేశం నలుమూలల నుండి పద్దెనిమిది రాష్ట్రాల అనబంధ సంఘాలకు చెందిన జాతీయ కౌన్సిల్ సభ్యులు , రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు , ప్రతినిధులు రెండువందల మంది హాజరయ్యారు.

సభలో ప్రసంగిస్తున్న ఐ.జే.యు. జాతీయ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి

సోమాలియాలో హోటల్‌పై ఆత్మాహుతి దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులు

-పాల్పడడంతో 32 మంది మృతి..
63 మంది తీవ్రంగా గాయాలు

న్యూ డిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : సోమాలియాలో హోటల్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడులకు పాల్పడ్డారు. మొగడిషులోని లీడో బీచ్‌లో ఆత్మాహుతి దాడికి పాల్పడ్డంతో 32 మంది మృతి చెందగా 63 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో పదిమంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. భద్రతా బలగాలు మరో ముగ్గురు తీవ్రవాదులను కాల్చి చంపాగా ఒకరిని పట్టుకున్నారు.

ఎక్కువ మంది గుంపుగా ఉన్నచోట ఆత్మాహుతి దాడికి పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు. దాడికి తామే బాధ్యులమని అల్‌ఖైదా అనుబంధం సంస్థ ప్రకటన చేసింది.

గత సంవత్సరంలో ఇదే బీచ్ లో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో తొమ్మిది మంది చనిపోయిన విషయం తెలిస్సిందే.

ఇండియా మిగులు ఆహారం ఉన్న దేశం : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్)శ్రీ:: ప్రధాని మోడీ ఇండియా మిగులు ఆహారం ఉన్న దేశమని, ప్రపంచ ఆహార భద్రత, ప్రపంచ పోషకాహార భద్రత కోసం కృషి చేస్తున్న దేశం అని అన్నారు. ఢిల్లీలో వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ అంతర్జాతీయ సదస్సు(ఎఅంఇ)ను ఆయన నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంద్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపే తం చేయడానికి, రైతుల జీవితాలను బాగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. చిరుధాన్యాలు, పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రదేశంగా ఉందన్నారు. దేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగి స్తుందన్నారు. కిసాన్ సమ్మాన్ కింద ఒక్క క్లిక్ తో పది కోట్ల రైతుల ఖాతా లోకి నిధులు జమా అవుతున్నా యన్నా రు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసా య శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎంఎల్ఎలు టార్గెట్ చేశారు -క్షమాపణ చెబుతున్నా: దానం



హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కావాలనే తనని టార్గెట్ చేశారని ఎంఎల్ఎ దానం నాగేందర్ మండిపడ్డారు. ఎంఎల్ఎ క్వార్టర్స్‌లో ఖైరతాబాద్ ఎంఎల్ఎ దానం నాగేందర్ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు.

హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడేటప్పుడు ఆటంకం కలిగించారని, బిఆర్ఎస్ ఎంఎల్ఎలు మాట్లాడింది మైక్‌లో రికార్డు కాలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తనని కించపరిచే విధంగా మాట్లాడడంతోనే తాను సహనం కోల్పోయానని వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు.

తన వ్యాఖ్యలు ఎవరికైనా బాధను కలిగిస్తే క్షమాపణ చెబుతున్నానని, గత పది సంవత్సరాల నుంచి తనలాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని దానం మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పద్ధతిని మార్చుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

అసెంబ్లీలో హైదరాబాద్ నగర పరిస్థితిపై దానం నాగేందర్ మాట్లాడుతుండగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గోల చేశారు.

దీంతో ఆగ్రహానికి గురైన దానం నాగేందర్ 'మీరు ఇలాగే ప్రవర్తిస్తే హైదరాబాద్‌లో తిరగనియ్యం కొడకల్లారా.. తోలు తీస్తా' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాటకాలు ఆడుతుతున్నారా అంటూ ఆవేశంగా మాట్లాడిన విషయం విధితమే.

రైతులకు అత్యుత్తమ ధరలు పొందడంలో అధికారులు సహాయం చేయాలి

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్): రైతులు మార్కెట్‌లో అత్యుత్తమ ధరలు పొందడంలో అధికారులు సహాయపడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. అవసరమైతే నిల్వలు అందించడంలో సహాయం చేయాలని సూచించారు. సచివాలయంలో వ్యవసాయ, సహకార, చేనేత శాఖల పరిధిలోని సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎండిలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఖమ్మం మార్కెట్ ఆధునీకరణపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడారు. రైతులకు నమ్మకమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఉత్తమ విత్తన సంస్థలను ఎంపిక చేసి గుర్తించాలన్నారు. వ్యవసాయ, సహకార, చేనేత శాఖల సంస్థల పనితీరుపై దిశానిర్దేశం చేశారు. విత్తనాల లభ్యత, భృతీకరణపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘునందన్ రావు, శైలజ రమయ్యార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి వెంకట్ రెడ్డి

నల్గొండ, ఆగష్టు 3 :ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం నల్లగొండలో ప్రజాదర్బార్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం సమీపంలోని మున్సిపల్ పార్కులో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేయగా.. మరికొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారవయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన నల్లగొండ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించాలన్న కౌన్సిల్ సమావేశం మందిరానికి శంకుస్థాపన చేశారు. గుండ్లపల్లి వద్ద డిస్ట్రిబ్యూటరీ 37కు నీటిని విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సయ్యద్ మసాబ్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ అత్యుత్తమ స్మార్ట్ సిటీస్ జాబితాలో మన నగరాలు ఎక్కడ !

దినదినం పట్టణ జనాభా వేగంగా పెరుగుతోంది. రానున్న రోజుల్లో 70 శాతం వరకు ప్రపంచ జనాభా పట్టణాల్లోన తిష్టవేయనున్నారు. భూతాప ప్రకోపాలు, వాతావరణ ప్రతికూల వికృత విపత్తుల వెల్లువతో ప్రపంచ మానవాళి పలు సవాళ్ళను ఎదుర్కోనున్నారు. భూగోళం నిప్పుల కుంపటి అవుతున్నది. కాలుష్య భూతం కోరలు చాస్తున్నది. స్వార్థం కోసం భూమాత సహజత్వానికి తూట్లు పొడుస్తూ మనిషి బుద్ధి గడ్డి తింటున్నది. తను నిల్చున్న భూగోళ చెట్టు కొమ్మను తానే నరుక్కుంటున్నాడు. తన బొందను తానే తవ్వుకుంటున్నాడు. సుస్థిర భవిత ప్రశ్నార్థకం అవుతున్నది. ప్రాణికోటి మనుగడ ప్రమాదంలో పడుతున్నది. అధిక జనసాంద్రత కలిగిన పట్టణాల మురికివాడల పరిస్థితి మరింత దిగజారుతున్నది. పట్టణ ఆవాసాలు ప్రజారోగ్య కేంద్రాలుగా మారాలనే సత్సంకల్పంతో ప్రతి ఏట "ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్(ఐఎండి)" ప్రపంచ దేశాల ప్రధాన పట్టణాలను "స్మార్ట్ సిటీస్ ఇండెక్స్" ఆధారంగా వర్గీకరిస్తూ అత్యుత్తమ స్మార్ట్ సిటీస్ ర్యాంకులను విడుదల చేస్తున్నది. తాజాగా 'స్మార్ట్ సిటీస్ ఇండెక్స్ - 2024' ఐదవ నివేదికను విడుదల చేస్తూ పట్టణాల నివాసయోగ్యతను నిర్వచించడానికి ప్రయత్నాలు చేసింది.

ప్రపంచ అత్యుత్తమ 10 స్మార్ట్ సిటీస్:

ప్రపంచవ్యాప్తంగా 142 ప్రధాన నగరాలకు చెందిన నివాసయోగ్యత, ఆరోగ్యం, ప్రజా భద్రత, రవాణా వ్యవస్థలు, విద్య, పారిశుద్ధ్యం, అనేక అవకాశాలు, కాలుష్య ప్రమాణాలు లాంటి పలు అంశాలను విశ్లేషిస్తూ అత్యుత్తమ స్మార్ట్ సిటీస్ జాబితాను ర్యాంకుల వారిగా విడుదల చేసింది. ప్రపంచ అత్యుత్తమ 10 స్మార్ట్ సిటీస్ ఇండెక్స్-2024 జాబితాలో జూరిచ్(స్విస్), ఓస్లో(నార్వే), క్యాన్‌బెరా(ఆస్ట్రేలియా), జెనీవా(స్విస్), సింగపూర్(రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్), కోపెన్‌హాగెన్‌డెన్మార్క్), లాస్సానే(స్విస్), లండన్(యూకె), హెల్‌సింకి(ఫిన్‌లాండ్), అబూదాబీ(యూఏఈ) పట్టణాలు ప్రపంచ అత్యుత్తమ స్మార్ట్ సిటీస్‌గా చోటు దక్కించుకున్నాయి.

అత్యుత్తమ స్మార్ట్ సిటీస్ లక్షణాలు:

ప్రపంచ అత్యుత్తమ నగరంగా స్విట్జర్‌లాండ్‌లోని జూరిచ్ నగరం కాలుష్య రహితం, 3డి సిటీ మ్యాపింగ్, సుస్థిర శక్తి వనరులు, ప్రశాంత జీవన విధానం, వైద్య సదుపాయాలు, సులభతర రవాణా వ్యవస్థలు, ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు, ఉత్తమ ప్రమాణాలతో విద్యావకాశాలు లాంటి అంశాల్లో ప్రపంచ నగరాలకు ఆదర్శంగా ప్రథమ స్థానంలో నిలుస్తున్నది. అధిక పునరుత్పాదక శక్తి వినియోగం, కనిష్ట స్థాయిలో కార్బన్ ఉద్గారాలు, 2030 నాటికి జీరో కార్బన్ ఉద్గారాల స్థాయికి చేరడం లాంటి అంశాలతో నార్వే దేశానికి చెందిన ఓస్లో నగరం రెండవ స్థానాన్ని దక్కించుకుంది. మూడవ స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా రాజధాని క్యాన్‌బెరా నగరం అత్యాధునిక క్లాన్ ఎనర్జీ వాడకం, పునరుత్పాదక శక్తి వినియోగం, 2045 నాటికి జీరో కార్బన్ ఉద్గార స్థాయికి చేరడం, వ్యర్థాలు/ట్రాఫిక్ నియంత్రణలు, స్మార్ట్ లైటింగ్ సదుపాయాలు, సుస్థిర సేవా రంగాలు లాంటి అనుకూలతలతో ఆదర్శంగా నిలుస్తున్నది.

అత్యుత్తమ స్మార్ట్ సిటీల జాబితాలో హైదరాబాదుకు స్థానం:

ప్రపంచ తొలి 20 అత్యుత్తమ స్మార్ట్ సిటీల జాబితాలో నార్త్ అమెరికా, ఆఫ్రికా నగరాలు ఒక్కటి కూడా చోటు దక్కించుకోలేక పోయాయి. యూరోప్/ఆసియా దేశాలకు చెందిన మూడు నగరాలు మాత్రమే ఉండడం గమనించదగిన అంశంగా తీసుకోవాలి. భారత్‌కు చెందిన నగరాలు తొలి 100 స్థానాల్లో చోటు దక్కించుకోలేదు. ఇండియాలోని ఢిల్లీ నగరానికి 106వ స్థానం, ముంబాయికి 107న స్థానం, బెంగుళూరుకు 109వ స్థానం, హైదరాబాద్‌కు 111వ స్థానం దక్కించుకోవడం కొంత ఊరటను కలిగిస్తున్నది.

భారత కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్మార్ట్ సిటీస్ పథకం ద్వారా ఆయా నగరాల్లో పట్టణవాసుల జీవన ప్రమాణాలు పెరగాలని, 2025 జాబితాలోనైనా మన 'మహా'నగరాలు మరి కొన్ని ఉత్తమ స్థానాల్లో నిలవాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మల్లవల్లికి మహర్దశ.. త్వరలో లేలాండ్ ప్లాంట్ పునఃప్రారంభం

అమరావతి, ఆగష్టు 3 : ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉన్న మల్లవల్లికి మహర్దశ పట్టింది. గత ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకి విసిగిపోయి, వారి విధానాలతో ఫ్యాక్టరీ నడపలేక మూసివేసిన అశోక్ లేలాండ్ సంస్థ కృష్ణజిల్లా బాపులపాడు మండలంలోని మల్లవల్లిలో తయారీ ప్లాంట్ ను పునః ప్రారంభించేందుకు సిద్ధమవుతుంది.

2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిన ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, 2024 జూలై 29వ తేదీ అశోక్ లేలాండ్ కంపెనీ చైర్మన్ ధీరజ్ జి. హిందూజ కి లేఖ రాయటం జరిగింది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటంతో ఎపిను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషి వివరించటం జరిగింది.

ప్లాంట్ ప్రారంభిస్తే దాదాపు 5 వేల మంది నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశం దొరుకుతుందని వివరించారు.ఎంపి లేఖకు ఆ కంపెనీ చైర్మన్ ధీరజ్ జి. హిందూజ సానుకూలంగా బదులి చ్చారు. మల్లవల్లి ప్లాంట్ లో తమ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ తయారు చేయడం లక్ష్యమని తెలియజేశారు. ప్లాంట్ లో కార్యకలపాలు మొదలుపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరం అవుతుందన్నారు. ఈ విషయంలో సహకరించాలని కేశినేనిని కోరారు.

ఈ విషయం పై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ తో సంస్థ మేనేజ్మెంట్ టీమ్ కలుస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ప్లాంట్‌ను పునరుద్ధరిం చడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మద్దతు ఇవ్వడానికి ఆసక్తి గా వున్నట్లు తెలిపారు.

రెండు జల పంపిణీ నిల్వ ప్లాంట్లకు కేంద్ర విద్యుదధీకృత సంస్థ (సీఈఏ) ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :రెండు జల పంపిణీ నిల్వ ప్లాంట్లు (హైడ్రో పంప్డ్ స్టోరేజీ ప్లాంట్/పీఎస్పీలు) ఓహెచ్ పీసీ లిమిటెడ్ (ఒడిశా ప్రభుత్వ సంస్థ) అభివృద్ధి చేస్తున్న ఒడిశాలోని 600 మెగావాట్ల అప్పర్ ఇంద్రావతి, కేపీసీఎల్ (కర్ణాటక ప్రభుత్వ సంస్థ) అభివృద్ధి చేస్తున్న కర్ణాటకలోని 2000 మెగావాట్ల శరావతికి కేంద్ర విద్యుత్ అధీకృత సంస్థ (సీఈఏ) రికార్డు సమయంలో సమ్మతి తెలిపింది. సీడబ్ల్యూసీ, జీఎస్ఐ, సీఎస్ఎంఆర్ఎస్, ఇతర భాగస్వాములు సంయుక్తంగా సీఈఏకు స్పష్టంగా మద్దతిచ్చాయి.

డీపీఆర్ ల తయారీ కోసం సర్వే, పరిశోధన కింద హైడ్రో పీఎస్పీల (దాదాపు 60 గిగావాట్లు) కోసం కూడా సీఈఏకు పెద్ద సంఖ్యలో ప్రతిపాదనలు అందాయి. వారంతా డీపీఆర్ తయారీలో వివిధ దశల్లో ఉన్నారు. డీపీఆర్ ల తయారీ అనంతరం, విద్యుత్ చట్టం-2003లోని సెక్షన్ 8 ప్రకారం ఈ పీఎస్పీలకు సీఈఏ సమ్మతి పొందడం కోసం డెవలపర్లు వాటిని సంస్థ వెబ్ సైట్లో అప్ లోడ్ చేస్తారు.

భారత ప్రభుత్వ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమానికి అనుగుణంగా పీఎస్పీల సమ్మతి ప్రక్రియను వేగవంతం చేయడం కోసం మార్గదర్శకాలను సవరించడం ద్వారా పీఎస్పీల డీపీఆర్ల తయారీ ప్రక్రియను సీఈఏ సులభతరం చేసింది.

డీపీఆర్ల వివిధ అంశాల పరిశీలనకు ఆవశ్యకమైన పత్రాల తనిఖీ జాబితాను చేర్చారు. గతంలో ఉన్న తనికీ జాబితాను కుదించారు.

మొదటి 13 అధ్యాయాలు పూర్తయిన తర్వాత డెవలపర్లు డీపీఆర్ ను ఆన్లైన్ లో సమర్పించవచ్చు. కొన్ని అధ్యాయాలను తొలగించడం ద్వారా డీపీఆర్ ను కుదించారు.

వ్యయ ఉ ఆర్థిక అధ్యాయాల ఆమోదం తప్పనిసరి కాదు. చట్టం ఆవశ్యకతకు అనుగుణంగా సూచితాంశం, రికార్డుల కోసమే ఈ అధ్యాయాలను సమర్పించాలి.

క్లోజ్ లూప్ పీఎస్పీలు రిజర్వాయర్ల కోసం ప్రత్యామ్నాయ స్థల ప్రణాళికను సమర్పించాల్సిన అవసరం లేదు.

సమర్పించిన డీపీఆర్ సీఈఏ/సీడబ్ల్యూసీ/జీఎస్ఐ/సీఎస్ఎంఆర్ఎస్ బృందాలు జారీ చేసిన ముందస్తు డీపీఆర్ అనుమతులకు అనుగుణంగా ఉందని పేర్కొంటూ డెవలపర్ నుంచి హామీని చేర్చారు. దీంతో మళ్లీ డీపీఆర్ ను పునఃపరిశీలన కోసం పంపించాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల 4 నుంచి 5 నెలల సమయం ఆదా అవుతుందని అంచనా.

డెవలపర్ల నష్ట సంభావ్యత, వ్యయంతో ముందస్తు తవ్వకాలకు అనుమతి ఇచ్చే ప్రక్రియ ద్వారా పనులు ప్రారంభించడం కోసం ఆ ప్రదేశంలో డెవలపర్లు ముందస్తు చర్యలు తీసుకునేలా క్రమబద్ధీకరించారు. దీనివల్ల ప్రాజెక్టు అమలుకు 6 నుంచి 8 నెలల సమయం ఆదా అవుతుందని అంచనా.

డెవలపర్లు సకాలంలో పరిశోధనలు జరిపి, మదింపు సంస్థలకు నివేదికలు సమర్పించాలని సూచించారు. దాంతో, మదింపు సంస్థలు సమాంతర కార్యకలాపాలు నిర్వహించగలవు. దీని వల్ల కూడా 1 నుంచి 2 నెలల సమయం ఆదా అవుతుందని అంచనా.దేశ ఇంధన భద్రత కోసం ఇంధన నిల్వ వ్యవస్థలు; ముఖ్యంగా పీఎస్పీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఉత్పత్తి) ప్రకారం, 2031-32 నాటికి బీఈఎస్ఎస్ సహా ఇంధన నిల్వ వ్యవస్థల స్థాపిత సామర్థ్యం 74 గిగావాట్లుగా ఉంటుందని అంచనా.సీడబ్ల్యూసీ, జీఎస్ఐ, సీఎస్ఎంఆర్ఎస్, ఎంవోఈఎఫ్, హైడ్రో పీఎస్పీ డెవలపర్ల తోడ్పాటుతో ఈ ఆవశ్యకతను సంపూర్ణంగా సాధించడానికి సీఈఏ కృషి చేస్తోంది.

అమరావతికి మహర్దశ.. సీఆర్డీయే అధికారులతో చంద్ర బాబు సమీక్ష

అమరావతి, ఆగష్టు 3 : గత ప్రభుత్వం తగ్గించిన సీఆర్డీయే పరిధిని మళ్లీ పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. సచివాలయంలో సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశం జరిగింది.

గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్ని రోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై చర్చించారు. మొత్తం 12 అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూ కేటాయింపులు జరపాలని సీఎం సూచించారు.

గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్ష చేసి.. ఆసక్తి చూపే, పెట్టుబడులు పెట్టగలిగే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు. సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్లు పొడిగిస్తూ సమావేశంలో నిర్ణయించారు

దేశంలో టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు. 2015లో తెచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8352 చదరపు కిలోమీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మళ్లీ వెనక్కి తేవాలని అధికారులకు సూచించారు.

కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ -5 జోన్ పైనా సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష జరుపుతున్నామని అధికారులు సీఎంకి వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లేన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్సల్టెంట్లను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు: మంత్రి నారాయణ

సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ..హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. సీఆర్డీయేలో కొత్తగా 778 మంది ఉద్యోగులను నియమించు కుంటామన్నారు. సీఆర్డీయే కోసం 32 మంది కన్సల్టెంట్లను తీసుకోవడానికి అథారిటీ వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. ఐకానిక్ బ్రిడ్జిల నిర్మాణమే చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించామన్నారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే అంత వరకు కరకట్ట రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు.

అమరావతిలోని ఈ-5, 11, 13, 15 రోడ్లను ఎన్‌హెచ్‌కు కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతికి ఈఆర్ఆర్, ఓఆర్ఆర్‌లు ఉంటాయన్నారు. అమరావతిని కనెక్ట్ చేసేలా కృష్ణా నదిపై ఆరు బ్రిడ్జిలు ఉంటాయన్నారు.సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్

తప్పకుండా ప్రజలు తిరగబడే రోజు వస్తుంది హెచ్చరించిన కేటీఆర్

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మార్పు మార్పు అంటూ తెలంగాణ ప్రజలను ఎక్కువ రోజులు ఏమార్చలేరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పకుండా ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దమ్ముంటే అశోక్‌నగర్‌కు వచ్చి.. నువ్వు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ కరెక్ట్ అని చెప్పమని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఈ 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిందని అక్కడ ఉన్న నిరుద్యోగులతో చెప్పించాలన్నారు. అలా చేస్తే మేమందరం రాజీనామా చేస్తామని సవాలు విసిరారు.రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అని కేటీఆర్ అన్నారు. ఈ విషయం మీకు కూడా తెలుసని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. మీరిచ్చిన జాబ్ క్యాలెండర్ బోగస్ అని తెలుసు.. అయినా కూడా పిల్లల్లో ఉద్వేగాల్ని రెచ్చగొట్టేవిధంగా లేని ఒక వాతావరణం నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మీ క్యాలెండర్ బోగస్.. అందులో ఉద్యోగాలే లేవు. అందులో తారీఖులు తప్ప ఏమీ లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్‌పై చర్చ పెట్టమంటే రాష్ట్ర ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు. సిగ్గులేకుండా మళ్లీ మా ఎమ్మెల్యేలను సాటి ఎమ్మెల్యేతో ఒక బజారు భాషలో తిట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసనభకు చీకటి రోజు అని ఆయన వ్యాఖ్యానించారు. దుర్మార్గమైన పద్ధతిలో నిన్న, మొన్న మా అక్కల్ని అవమానించారని.. ఇవాళ ఒక సభ్యుడు అమ్మ, అక్క అని తిడుతుంటే శాడిస్టు మాదిరిగా ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతూ అందర్నీ ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తప్పకుండా తెలంగాణ యువత తప్పకుండా రేవంత్ రెడ్డికి తగు రీతిలో సమాధానం చెబుతుందని హెచ్చరించారు.. ఎక్కువ రోజులు డ్రామా నడవదని స్పష్టం చేశారు.ఈ ఐదారు రోజుల శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వం తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గవర్నమెంట్‌లో విషయం లేదు.. కేవలం ఊదరగొట్టే ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేవని తేలిపోయిందని కాబట్టే ఈ బజారు భాషతో మమ్మల్ని రెచ్చగొడుతున్నారని తెలిపారు. మంచిగా మాట్లాడుతుంటే కావాలనే ఉసిగొల్పి ప్రజల దృష్టి మరల్చే ఒక చీప్ టాక్టిక్స్‌కు చేస్తున్నారని మండిపడ్డారు. ఈయన చీఫ్ మినిస్టర్ కాదు.. చీప్ మినిస్టర్ అని ఎద్దేవా చేశారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిగా పైశాచిక ఆనందం పొందుతూ.. ఆడబిడ్డలను అవమానిస్తూ.. ఎమ్మెల్యేలను బూతులు తిట్టిస్తూ ఇష్టమొచ్చినట్టు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అందుకే అసెంబ్లీలో నిరసన చెప్పి బయల్దేరి గన్‌పార్క్ వద్దకు వచ్చి.. మా శాసన సభ్యులు, మండలి సభ్యులు అందరం వచ్చి మా నిరసన చెబుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ మీద కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెబుతుందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ విషయంలో కూడా తప్పకుండా ప్రభుత్వాన్ని తూర్పార పడుదామని అనుకున్నామని చెప్పారు. కానీ బజారు భాషలో మాట్లాడేసరికి మా అక్క కోవ లక్ష్మి దుఃఖం ఆపుకోలేక.. తమను బయటకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ శాసనసభలో తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే ముచ్చట్లు లేవని.. కేవలం కాంగ్రెస్ పార్టీ డ్రామాలు, కాంగ్రెస్ పార్టీ నాటకాలు తప్ప ఏమీ లేవని మండిపడ్డారు. అప్పులు, అప్పులు అని ఇన్ని రోజులు తప్పుడు కూతలు కూశారని చెప్పారు. అప్పులు లేవు.. ఈ రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్ స్టేట్ అని మేం ఎస్టాబ్లిష్ చేస్తే ఇవాళ నోరు మూసుకున్నారని తెలిపారు. అనేక విషయాలను డైవర్ట్ చేయడానికే మా అక్కల మీద నోరుపారేసుకుని.. కావాలని ప్రజల దృష్టి మరల్చే ఓ చిల్లర ప్రయత్నం చేస్తున్నాడు.. ఈ చిల్లర ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గ్రహించాలని తెలంగాణ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

మదింపు సంవత్సరం 2024-25కుగాను రికార్డు స్థాయిలో 7.28 కోట్ల 'ఐటీఆర్'లు దాఖలు

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :పన్ను చెల్లింపుదారులు, పన్ను సంబంధ వృత్తి నిపుణులు సకాలంలో తమ బాధ్యతను నిర్వర్తించడంతో మదింపు సంవత్సరం (ఎవై) 2024-25కుగాను ఆదాయపు పన్ను రిటర్ను (ఐటీఆర్)లు గరిష్ఠ స్థాయిలో దాఖలయ్యాయి. ఈ మేరకు 2024 జులై 31నాటికి 7.28 కోట్లకుపైగా 'ఐటీఆర్'ల దాఖలుతో కొత్త రికార్డు నమోదైంది. ఇది 'ఎవై' 2023-24లో ఇదే తేదీనాటికి అందిన (6.77 కోట్ల) రిటర్నులతో పోలిస్తే 7.5 శాతం అధికం కావడం గమనార్హం.

ఈసారి కొత్త పన్ను విధానంవైపు మొగ్గుచూపిన పన్ను చెల్లింపుదారుల సంఖ్య గణనీయంగా ఉంది. ముఖ్యంగా 'ఎవై' 2024-25లో మొత్తం 7.28 కోట్ల 'ఐటీఆర్'లకుగాను పాత విధానం కింద 2.01 కోట్లు దాఖలుగా, 5.27 కోట్లు కొత్త విధానం ప్రకారం సమర్పించినవే కావడం విశేషం. అంటే- పన్ను చెల్లింపుదారులలో దాదాపు 72 శాతం కొత్త విధానాన్ని ఎంచుకోగా, మిగిలిన 28 శాతం పాత పద్ధతినే పాటించారు.

ఇక ఒక్కరోజులో దాఖలైన రిటర్నుల సంఖ్య రీత్యా 2024 జులై 31న అత్యధికంగా అందాయి. సాధారణంగా జీతభత్యాలపై ఆధారపడిన చెల్లింపుదారులతోపాటు ఇతరత్రా తనిఖీ రహిత రిటర్నుల దాఖలుకూ 2024 జులై 31 తుది గడువుగా ఉంది. తదనుగుణంగా ఆ ఒక్కరోజున అత్యధికంగా 69.92 లక్షలకుపైగా 'ఐటీఆర్'ల దాఖలయ్యాయి. ఇందులో భాగంగా ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా అత్యధికంగా గంటకు 5.07 లక్షలు దాఖలయ్యాయి. ఇవన్నీ 2024 జులై 31న రాత్రి 7-8 గంటల మధ్య సమర్పించినవే. కాగా, ఒక్క సెకనులో దాఖలైన అత్యధిక రిటర్నుల రీత్యా 2024 జులై 17న 8గం:13ని:54 సెకను వేళ 917 అందాయి. అలాగే నిమిషానికి దాఖలైన అత్యధిక రిటర్నుల సంఖ్య రీత్యా 2024 జులై 31న రాత్రి 8గం:13నిమిషంలో 9,367 దాఖలయ్యాయి. అదేవిధంగా తొలిసారి 'ఐటీఆర్' సమర్పించిన వారినుంచి 31.07.2024నాటికి 58.57 లక్షలు అందాయి. దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య విస్తరణకు ఇదొక నిదర్శనం.

చరిత్రలో ప్రప్రథమంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలిరోజు... 2024 ఏప్రిల్ 1న ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా వివిధ రకాల 'ఐటీఆర్'ల (ఐటీఆర్-1, 2, 4, 6) దాఖలు సదుపాయాన్ని ఆదాయపు పన్ను విభాగం అందుబాటులోకి తెచ్చింది. మునుపటి ఆర్థిక సంవత్సరాలతో పోలిస్తే ఐటీఆర్-3, 5లను కూడా ఎంతో ముందుగా ఆవిష్కరించారు. పాత, కొత్త పన్ను విధానాలపై చెల్లింపుదారులలో అవగాహన కల్పన దిశగా ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా తరచూ అడిగే ప్రశ్నల (ఎఫ్ఎక్యూ) విభాగంలో సంబంధిత వీడియోలను ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచారు.

నిర్దిష్ట గడువుకు ముందే 'ఐటీఆర్' దాఖలు చేసేలా చెల్లింపుదారులను ప్రోత్సహిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్యకల్పన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. దీంతోపాటు వేర్వేరు వేదికలలోనూ ప్రత్యేక నృజనాత్మక ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించారు. హిందీ, ఆంగ్లంసహా 12 భారతీయ భాషలలో సమాచార ప్రదాన వీడియోలను డిజిటల్ వేదికలలో ఉంచారు. అంతేకాకుండా బహిరంగ ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఈ కృషి ఫలితంగా 'ఐటీఆర్'ల సమర్పణ సంఖ్య ఆశించినదానికన్నా ఎక్కువగానే పెరిగింది. కింది పట్టికలోని కొన్నేళ్ల 'ఐటీఆర్' దాఖలు సంబంధిత సమాచారం ఈ వాస్తవాన్ని రుజువు చేస్తోంది:

ప్రస్తుత 'ఎవై' 2024-25లో దాఖలైన 7.28 కోట్ల రిటర్నులలో 45.77 శాతం (3.34 కోట్లు) ఐటిఆర్-1 కిందకు వస్తాయి. అలాగే ఐటిఆర్-2 కింద 14.93 శాతం (1.09 కోట్లు); ఐటిఆర్-3 కింద 12.50 శాతం (91.10 లక్షలు); ఐటిఆర్-4 కింద 25.77 శాతం (1.88 కోట్లు), ఐటిఆర్-5 నుంచి ఐటిఆర్-7 వరకూ 1.03 శాతం (7.48 లక్షలు)గా ఉన్నాయి. వీటిలో 43.82 శాతం ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా అందుబాటులోగల ఆన్‌లైన్ సదుపాయంతో దాఖలయ్యాయి. మిగిలినవన్నీ ఆఫ్‌లైన్ సౌకర్యంతో దాఖలు చేశారు.

రిటర్నుల దాఖలు గరిష్ఠ స్థాయిలో వెల్లువెత్తినప్పటికీ ఇ-ఫైలింగ్ పోర్టల్ దీటుగా ప్రతిస్పందిస్తూ చెల్లింపుదారులు సకాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా దాఖలు చేసేందుకు తోడ్పడింది. కాబట్టే, 2024 జులై 31 ఒక్కరోజునే 3.2 కోట్ల 'లాగిన్'లు సఫలమయ్యాయి.

'ఐటిఆర్'ల పరిశీలన ప్రారంభించి, పన్ను వాపసు ఉత్తర్వులు పొందడంలో కీలకమైన 'ఇ-వెరిఫికేషన్' (నిర్ధారణ) ప్రక్రియ కింద 6.21 కోట్లకుపైగా 'ఐటిఆర్'ల తనిఖీ ముగియడం ప్రోత్సాహకర పరిణామం. వీటిలో 5.81 కోట్లకుపైగా (93.56 శాతం) రిటర్నుల నిర్ధారణ 'ఆధార్' ప్రాతిపదికగాగల 'ఒన్ టైమ్ పాస్ వర్డ్' (ఒటిపి) ద్వారా పూర్తయింది. కాగా, 'ఎవై' 2024-2025కుగాను 2024 జులై 31నాటికి 2.69 కోట్లకుపైగా 'ఐటిఆర్'ల (43.34 శాతం) పరిశీలన పూర్తయింది. ఇక 91.94 లక్షలకు పైగా చలానాలను 'టిన్ (టిఐన్) 2.0' వ్యవస్థ ద్వారా స్వీకరించారు. ఈ మాధ్యమం ద్వారా 2024 ఏప్రిల్ 1 నుంచి (ఎవై 2024-25కు) దాఖలైన మొత్తం చలానాల సంఖ్య 1.64 కోట్లు.

పన్ను చెల్లింపుదారులు 31.07.2024 వరకు అడిగిన దాదాపు 10.64 లక్షల ప్రశ్నలకు ఇ-ఫైలింగ్ సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్) బృందం జవాబిస్తూ గరిష్ఠ స్థాయిలో రిటర్నులు సకాలంలో దాఖలయ్యే మూర్తి సహకారం అందించింది. కాల్ స్వీకరణ, సమాధానాలివ్వడం, ప్రత్యక్ష సంభాషణ (లైవ్ చాట్), వెబెక్స్ (చివఎఇలీ), కో-బ్రౌజింగ్ (ఇనీ-ఎతీనీలిబతినిణ

ఫుడ్ పాయిజన్.. 100 మంది విద్యార్థులకు అస్వస్థత

-20 మంది విద్యార్థులకు వాంతులు విరోచనాలు..
-కలెక్టర్ ఆగ్రహం..
-హుటా హుటిన ఆర్డిఓ విద్యాశాఖ అధికారులు విచారణ..
-ఫుడ్ పాయిజన్ జరిగింది?, ఆర్డిఓ..
-జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్పకపోవడంతో ఆందోళన..

అమరావతి, ఆగష్టు 3 : నంద్యాల జిల్లా శివారులో ఉన్న శనివారపు దస్తగిరి రెడ్డి (ఎస్ డి ఆర్) స్కూల్ నందు ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. వైసీపీ నాయకుడికి చెందిన ఆ ప్రాంగణంలో

పాఠశాలతో పాటు కళాశాల కూడా నిర్వహిస్తున్నారు. కళాశాల యాజమాన్యంలో ఒకరి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు రాత్రి నిర్వహించారు. అనంతరం ఆహారం తిన్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కావటంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఫుడ్ పాయిజన్ విషయాన్ని గుట్టు చప్పుడు కాకుండా కళాశాల యాజమాన్యం ఉంచటం విశేషం.

ఎవరికీ తెలియకుండా నంద్యాలకు చెందిన ఇద్దరు ప్రముఖ ఆసుపత్రుల వైద్యంతో పాఠశాలలోనే విద్యార్థులకు చికిత్స అందించినట్లు తెలుస్తోంది. వైద్యులను స్కూల్ కు పిలిపించుకుని గుట్టు చప్పుడు కాకుండా మీడియా మిత్రులకు కూడా చెప్పకుండా వైద్యం ఇప్పించిన సమాచారం బయటకి లీక్ అయ్యింది. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా విషయం తెలపక పోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన జరిగింది. లక్షల రూపాయల ఫీజులు తీసుకొని విద్యార్థులకు ఏం జరిగినా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడంతో విద్యార్థి సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

విషయం జిల్లా కలెక్టర్ రాజకుమారికి తెలియడంతో విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థులకు వైద్యం అందించి ఏం జరిగిందో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అధికారులు హడావుడిగా సంఘటన జరిగిన పాఠశాల ప్రాంగణానికి వెళ్లారు. నంద్యాల ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి ఎంఈఓ బ్రహ్మం తో పాటు వీఆర్వో ఏఎన్ఎంలు పాఠశాలకు వెళ్లారు. అక్కడ జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకుని విద్యార్థులని అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఆ పాఠశాల విద్యార్థులు రాత్రి అన్నం తిన్న తర్వాత 20మంది విద్యార్థులు వాంతులు విరేచనాలు చేసుకున్న మాట వాస్తవమేనని ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి విలేకరులకు తెలిపారు.

ఆయన మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలు ఆ పాఠశాలలో జరిగాయని సుమారు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. అందులో అన్నం తిన్న విద్యార్థులు వాంతులు విరేచనాలు చేసుకున్న మాట వాస్తవమని, 20 మంది విద్యార్థులకు సెలైన్ బాటిల్లు ఎక్కించి ప్రథమ చికిత్స చేశారని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులతో మాట్లాడాలని వారందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులకు సంఘటన తెలిసినా బయటకు చెప్పవద్దని యాజమాన్యం ప్రాధేయ పడినట్టు తెలుస్తోం. పాఠశాల యాజమాన్యం పోలీసులకు, అధికారులకు సమాచారం ఇవ్వకుండా దాచి పెట్టడంలో ఆంతర్యమేమిటని, విద్యార్థులకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఘటన జరిగింది వాస్తమేనని విచారణ చేసిన అధికారులు పేర్కొనడంతో నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపించినట్లు ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని హాస్టళ్లలోనూ ఆకస్మిక తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. మరుగుదొడ్లను, స్థానపు గదులను విద్యార్థులు అసౌకర్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి

శ్రీశైలం, ఆగష్టు 3 : ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శనివారం నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భువనేశ్వరికి ఆలయ మర్యాదలతో ఈవో పెద్దిరాజు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమర్చాన పూజలు చేశారు. అనంతరం అర్చకులు వేదాశీర్వాదం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట టీడీపీ నాయకులు, అధికారులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి..

అమరావతి, ఆగష్టు 3 :విద్యుద్ఘాతంతో రైతు మృతిచెందిన ఘటన తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని చిట్యాల మండలం ముచినిపర్తి గ్రామ శివారు గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మోర్తల లక్ష్మారెడ్డి(35) శనివారం వంట పొలం బావి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.. ఎమ్మెల్యే కడియం

వరంగల్, ఆగష్టు 3 :సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల, మాదిగల ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేయాలనే డిమాండ్ తో చేపట్టిన ఉద్యమం నిరంతరం కొనసాగినప్పటికీ ఈ వర్గీకరణ డిమాండ్ సుప్రీంకోర్టులో ఉందని, మాదిగ, మాల ఉపకులాల వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు వర్గీకరణకు సానుకూలంగా తీర్పునివ్వడం శుభ పరిణామమన్నారు.

ఈ వర్గీకరణతో అట్టడుగు పేద వర్గాలకు రాబోవు రోజుల్లో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కలిగి వారి కుటుంబాలు ఆర్థికాభివృద్ధి చెందుతారన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అధికార, ప్రతిపక్ష మేధావులు, ప్రజలు ఏకమై అమలుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ, గుడి వంశీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, లింగాల గణపురం, మండల అధ్యక్షులు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సతుల కోసం పతుల దీక్ష..

ఏలూరు, ఆగష్టు 3 : తమ భార్యలను కాపురానికి పంపించాలని కోరుతూ పతులు నిరశన దీక్ష చేస్తున్న ఘటన ఏలూరు చోటు చేసుకుంది.. వివరాలలోకి వెళితే వి. పవన్, పీబీ శేషసాయిలు ఏలూరు కు చెందిన శ్రీనివాస రామానుజ అయ్యర్ కు ఇద్దరు కుమార్తెలను వివాహం చేసుకున్నారు.. కొన్నాళ్లు వారి రెండు కాపురాలు సక్రమంగానే సాగాయి.. ఇద్దరు ఆ భార్యలు తండ్రిని చూసి వద్దామంటూ ఏలూరు వెళ్లారు. నెలలు గడుస్తున్నా వెళ్లిన వాళ్లు తిరిగి రాలేదు.. పంచాయితీలు పెట్టిన ఫలితం లేకపోయింది.. భార్యల నుంచి కూడా ఉలుకు పలుకు లేకుండా పోయింది..

చివరకుఉ ఈ సమస్యను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు పవన్.. ఆయన ఎస్పీని కలవమని సూచించారు.. ఎస్సీ డీఎస్పీని విషయం చెప్పారు.. అయినా సరే వాళ్ల మామ భార్యను కాపురానికి పంపించడం లేదని వాపోయాడు.. చివరికి తన కూతురును చూపించడం లేదని, .. ఫోన్ చేసినా ఉపయోగం లేకుండా పోయిందంటున్నాడు. తన పాపకు తనపై నెగిటివ్‌గా చెబుతున్నారని,.. బర్త్‌డే విషెస్ చెప్పినా.. నెగిటివ్ ఆడియో మెసేజ్‌లు పెట్టిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక వేరే దారి లేక తన తొడల్లుడితో కలసి ఇలా దీక్షకు దిగినట్టు చెప్పాడు పవన్..పెళ్లిళ్లు అయ్యాక ఇద్దరు కూతుళ్లను కాపురానికి పంపకుండా తిరిగి అల్లుళ్ళ పై కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్న శాడిస్ట్ మామ బికె. శ్రీనివాస రామానుజ అయ్యంగార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు స్థానిక కలక్టరేట్ వద&ధ రిలే నిరాహార దీక్షకు దిగారు ఈ అల్లుళ్లు.. అక్కడో ఫ్లెక్సీ కూడా కట్టారు..

శాడిస్ట్ మామయ్య బీకే శ్రీనివాస రామానుజ అయ్యంగార్‌పై చర్యలు తీసుకోవాలి.. ఇట్లు మోసపోయిన అల్లుళ్లు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు..

పోటెత్తిన పర్యాటకులు

-గేట్లు ఎత్తడంతో దిగువకు నీటి ప్రహహం
-వీకేంట్ కావడంతో పోటేత్తిన జనం
-అటు పుణ్య క్షేత్రం.. ఇటు రిజర్వాయర్ సందర్శనకు రాక
-ఘాట్ రోడ్డులో పది కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జాం

అమరావతి, ఆగష్టు 3 :శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తారు.. ఫుల్ వాటర్.. దీనికితోడు వీకెండ్.. ఇంకేముందీ.. శ్రీశైలం రద్దీ అమాంతం పెరిగింది. డ్యాం చూడటానికి వచ్చే సందర్శకులతో నల్లమల కొండ ప్రాంతం కిటకిటలాడుతున్నది.. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు సంఖ్య ఎక్కువుగానే ఉంటుంది.. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రైయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. నీటి పరవళ్లను చూసేందుకు జనం పొటెత్తుతున్నారు..

ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి

ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీశైల జలాశయ గేట్లను ఎత్తివేయడంతో ప్రత్యేక నీటి శోభను సంతరించుకుంది.

ఈ క్రమంలో శ్రీశైలం మల్లికార్జున బ్రమరాంబికా స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు నిత్యం తరలివచ్చే భక్తులు, యాత్రికులు, పర్యాటకుల తాకిడి శ్రీశైల డ్యామ్ వద్ద అధికమైంది. ప్రస్తుతం కృష్ణా, తుంగభద్రల నుంచి శ్రీశైల జలాశయం కు భారీగా వరద వస్తుండడంతో జలాశయం గేట్లను ఎత్తి డ్యామ్ నుంచి దిగువ నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్న సంగతి విదితమే. డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతుండటంతో ఆదృశ్యాలను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు, యాత్రికులు జలాశయం వద్దకు చేరుకుంటున్నారు. రేపు ఆదివారం సెలవు రోజు కావడంతో శనివారం నుంచే తాకిడి మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. సున్నిపెంట నుంచి దోమలపెంట వరకు సుమారు 10 కిమీ మేర భారీగా పర్యాటకుల వాహనాలు కనిపిస్తున్నాయి.

ఆసుందర దృశ్యాల చూడాలంటే రెండు కనులు చాలవు. డ్యాం గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తుండడంతో ఇక దృశ్యాల గురించి వర్ణించలేం. సుందరమైన వాతావరణాన్ని పర్యాటకులు ఆస్వాదిస్తున్నారు.

శ్రీశైలం ఆనకట్ట నుంచి కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ పరవశించి పోతున్నారు. తమ పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా నీటి పరవళ్ళ దృశ్యాలను తమ కెమెరాలు, సెల్ఫోన్లలో సెల్ఫీ లతో బందిస్తున్నారు. జలాశయం ఎత్తు 885 అడుగుల ఎత్తు నుంచి నీళ్లు దిగువకు వెళ్తుంటే.. తెల్లని పాలవలే నురుగుతో ఆ దృశ్యమే అద్భుతంగా ఉంటుందని కర్నూలు నగరానికి చెందిన ఉస్మానియా కళాశాల లెక్చరర్ శివ ప్రసాద్ పేర్కొన్నారు. నీళ్లలో నుంచి వచ్చే మురగ పాలకన్నా తెల్లగా కనిపించే దృశ్యాలను వీక్షిస్తూ పరవశించి పోతున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఎత్తైన కొండలు, పచ్చని పరవళ్లు శ్రీశైల డ్యామ్ ను మరింత కనువిందు చేస్తున్నట్లు పర్యాటకు పేర్కొంటున్నారు. నీటి పరవళ్ల మూలంగా ఉత్పన్నమయ్యే ఇంద్ర దనస్సు రంగులు శ్రీశైల డ్యాంకు మరింత అందాన్ని తెస్తున్నట్లు పర్యాటకులు పేర్కొంటున్నారు.

10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం

దీంతో ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో . శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా . ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదులుతున్నాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడుతున్నారు.

నిండుతున్న జలాశయం..

శ్రీశైల జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, 882.80 అడుగులుగా ఉంది. 215 ఈఎంసీల నీటి నిల్వలకు గాను 203.4290 టిఎంసీల నీటిని నిలువ చేశారు. ఇదే సమయంలో జలాశయంకు 4.81 లక్షల క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లోగా ఉంది. ఇందులో జూరాల స్పిల్ వే నుంచి 2,95,418, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 17,96 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1,67,864 క్యూసెక్కుల నీరు చేరుతుంది. మొత్తంగా జలాశయం కు 4,81,246 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది. ఇక డ్యామ్ నుంచి 4,24,,466 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుంది. ఇందులో ఏపీ పవర్ హౌస్ నుంచి 24,618, ఎడమ విద్యుత్ కేంద్రం నుంచి 38050, శ్రీశైలం డ్యాం స్పిల్ వే గేట్లు 20 అడుగుల మేర 10 గేట్లను ఎత్తి 4,64,740 క్యూసెక్కుల నీరు దిగువ సాగర్ కు విడుదలవుతుంది. ఇదే సమయంలో పోతిరెడ్డిపాడు కి 25వేల క్యూసెక్కులు, ముచ్చుమర్రి నుంచి 500 క్యూసెక్కులు, కల్వకుర్తికి 1600 క్యూసెక్కులు విడుదలవుతుంది.

రేషన్ దుకాణాల ద్వారా తక్కువ ధరకే కందిపప్పు -మంత్రి నాదెండ్ల

అమరావతి, ఆగష్టు 3 : ఏపీలోని నిరుపేదలకు తక్కువ ధరకే కందిపప్పు ను రేషన్‌షాపుల ద్వారా అందించనున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం గుంటూరు జిల్లా పరిషత్ సమావేశంలో క్షేత్ర స్థాయిలో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు.

పేదలకు అందించే బియ్యం పంపిణీ లో వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. రేషన్ బియ్యం దారి మళ్లించి కోట్లాది రూపాయాలను వైసీపీ పెద్దలు సంపాదించుకున్నారని విమర్శించారు. పేదలకు అందించాల్సిన రేషన్‌లో అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కూటమికి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ కూడా ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని సూచించారు. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతల విషయంలో ఏ పార్టీ అయినా చర్యలు ఒకేలా ఉంటాయని చెప్పారు.

ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరిత గతిన పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కరించాలి

-సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.

సంగారెడ్డి ఆగష్టు 03(నేటి నిజం ప్రతినిది) ధరణిలో పెండింగ్ లో

ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శనివారం హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు పెండింగ్ లోఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారించాలని, ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలనీ ఆదేశించారు . సక్సేషన్, పెండింగ్ ,మ్యుటేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు . జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ వున్నా దరఖాస్తులు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని తహసీల్దార్ ,రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా ప్రణాళికా బద్ధంగా, ప్రతిరోజూ పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు .

అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేసి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష లో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి,డి ఆర్ ఓ పద్మజా రాణి ,ఆర్ డి ఓ వసంత కుమారి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రషన్ అధికారి పరమేష్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాళోజీ వర్సిటీలో పీజీ డెంటల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్..

హైదరాబాద్, ఆగష్టు 3 :పీజీ డెంటల్ సీట్ల భర్తీకి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ ఎండీఎస్-2024లో అర్హత సాధించిన వారు దరఖాస్తుకు అర్హులని పేర్కొంది. ఇక ఈ నెల 4న ఉదయం 8 గంటల నుంచి 8న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా, ఎండీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. పూర్తి సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్ http://www.knruhs.telangana.gov.in సంప్రదించాలని అధికారులు సూచించారు.

ప్రేమించాలంటూ యువకుడి వేధింపులు.. మనస్తాపంతో బాలిక ఆత్మహత్య

హైదరాబాద్, ఆగష్టు 3 :ప్రేమ పేరుతో ఓ యువకుడు వేధింపులకు గురిచేయడంతో మనస్తాపం చెందిన బాలిక ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీనగర్‌లో చోటు చేసుకుంది. కుషాయిగూడ ఏసీపీ మహేశ్, స్థానికుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్ శ్రీరామ్‌నగర్‌కాలనీకి చెందిన బాలిక(16) హుస్నాబాద్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ.. 9వ తరగతి చదువుకుంటుంది. బోనాల పండుగకు ముందు తల్లిదండ్రుల వద్దకు వచ్చింది.

వీరు నివాసముంటున్న ప్రాంతంలోనే ఉంటున్న బోడ శివ (20) కూల్ డ్రింక్స్ దుకాణంలో పనిచేస్తూ.. బాలికతో చనువుగా ఉంటున్నాడు. బాలికకు మాయమాటలు చెప్పి.. ప్రేమిస్తున్నానంటూ వెంటపడటంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ నెల 1న గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో తల్లి కూరగాయలు తీసుకురావడానికి బయటకు వెళ్లింది. ఈ సమయంలో బాలిక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కూరగాయలు తీసుకొని ఇంటికి వచ్చిన తల్లి.. ఇంటి తలుపులు మూసి ఉండటంతో బాలికను తలుపులు తీయమంటూ ఫోన్ చేయగా స్పందించలేదు.

అనుమానంతో ఆమె చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు పగులగొట్టి చూడగా.. అప్పటికే బాలిక ఉరేసుకుని కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని కిందకు దించి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. శివ అనే యువకుడు ప్రేమ పేరుతో మానసికంగా వేధింపులకు గురిచేయడం వల్లే బాలిక మరణించిందంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తల్లి పేర్కొన్నది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యువకుడిపై కేసు నమోదు: ఏసీపీ మహేశ్

మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు బోడ శివపై 305, 78, ఏఎన్ఎస్ సెక్షన్, పోక్సో 11, 12తో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు కుషాయిగూడ ఏసీపీ మహేశ్ తెలిపారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. సూసైడ్ నోట్ వంటివి ఏవీ లేవని, మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు కిందపడి ఆర్టీసీ మెకానిక్ ఆత్మహత్య..

అమరావతి, ఆగష్టు 3 : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ లో శనివారం రైలు కిందపడి పుట్టపర్తి ఆర్టీసీ డిపో మెకానిక్ చంద్ర ఆత్మహత్య చేసుకున్నారు. అతని ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. ఈ ఘటనపై పుట్టపర్తి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారుతో స్టంట్ చేసిన మైనర్ బాలుడు.. స్కూటర్‌ను ఢీకొట్టడంతో మహిళ మృతి, బాలికకు గాయాలు

లక్నో, ఆగష్టు 3 : మైనర్ బాలుడు కారుతో స్టంట్ చేశాడు. అదుపుతప్పిన ఆ కారు ఒక స్కూటర్‌ను ఢీకొట్టింది. డ్రైవ్ చేసిన మహిళ మరణించగా, ఆమె కుమార్తె గాయపడింది. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం 17 ఏళ్ల బాలుడు తన స్నేహితులతో కలిసి కారు డ్రైవ్ చేశాడు. ఈ సందర్భంగా బిజీ రోడ్డులో కారుతో స్టంట్ చేశాడు. వంద కిలోమీటర్ల వేగంతో కారును అడ్డంగా నడిపాడు.

కాగా, కారు స్టంట్ బెడిసికొట్టింది. అదుపుతప్పిన అది స్కూటర్‌పైకి దూసుకెళ్లింది. ఆ స్కూటర్‌ను డ్రైవ్ చేసిన మహిళ, వెనుక కూర్చొన్న ఆమె కుమార్తె గాలిలోకి ఎగిరిపడ్డారు. ఆ మహిళ హెల్మెట్ ధరించినప్పటికీ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో మరణించింది.

ఆమె కుమార్తె అయిన 12 ఏళ్ల బాలిక కూడా గాయపడింది. వారిద్దరూ స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్లి వస్తుండగా ఈ సంఘటన జరిగింది.

మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న కాన్పూర్ పోలీసులు మైనర్ బాలుడితోపాటు అతడి తండ్రిని అరెస్ట్ చేశారు. స్కూల్ ఎగ్గొట్టిన ఆ బాలుడు తన స్నేహితులతో కలిసి కారుతో విన్యాసాలు చేసినట్లు తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఆ కారులో ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారని స్థానికులు తెలిపారు.

కాగా, కారు డ్రైవ్ చేసిన బాలుడ్ని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మరో అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు అక్కడి నుంచి పారిపోయారు.

స్కూటర్‌ను ఢీకొట్టడానికి ముందు పార్క్ చేసిన తన బైక్‌ను కూడా ఆ కారు ఢీకొట్టిందని ఒక వ్యక్తి తెలిపాడు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

కూరగాయల వేలం పాట నేపథ్యంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ

-ఒకరిపై మరొకరు రాళ్లు.. పరస్పరం దాడులు

-ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వెళ్లిన ఆస్పరి సర్కిల్ ఇన్స్పెక్టర్ పై దాడి

-ఈ ఘటనలో ఆయన తలకి తీవ్ర గాయాలయ్యాయి.

కర్నూల్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్): అస్పరి మండలం బిల్లెకల్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. కూరగాయల వేలం పాట నేపథ్యంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దాడులు చేసుకున్నారు. ఒకరిపై మరొకరు రాళు రువ్వుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు వెళ్లిన ఆస్పరి సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్పపై కూడా దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన తలకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. గతంలో వైసిపి కాంట్రాక్టర్ నల్లన్న రూ. 78 లక్షలకు వేలం పాటలో బిల్లెకల్ కూరగాయాల మార్కెట్ దక్కించుకున్నారు. వీరేశ్ అనే రైతు మిరప పంటను విక్రయించేందుకు మార్కెట్ కు వచ్చాడు. వేలం పాట తర్వాత డబ్బులు చెల్లించారు. కాగా డబ్బుల విషయంలో కాంట్రాక్టర్ నల్లన్న, మార్కెట్ నిర్వాహకుడు హనుమంత రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతు వీరేశ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. వేలం పాటను నిలిపేయాలని డిమాండ్ చేశాడు. దాంతో మార్కెట్ నిర్వాహకుడు హనుమంత రెడ్డి, రైతు వీరేశ్ లకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలియడంతో వైసిపి కన్వీనర్, టిడిపి మండల మాజీ కన్వీనర్ మార్కెట్ కు చేరుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. మార్కెట్ అంతా ఉద్రిక్తంగా ఉంది. ఇంకా వివరాలు అందాల్సి ఉంది.

తేళ్లూరి వెంకటేశ్వర్లను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

-ప్రజాసేవలో ముందుంటా...

- ప్రజల సేవకై మీ శీనన్న...

-ఆర్థిక సాయం అందించిన పరికపల్లి

ఖమ్మం, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన తేళ్లూరి వెంకటేశ్వర్లు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయము తెలుసుకొని వారిని పరామర్శించిన

జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తేళ్లురి వెంకటేశ్వర్లు పార్టీ కోసం చాలా కృషి చేశారని, ఏనలేని సేవలు అందించాడని, ఆయన సేవలు మరువలేనివి, అభినందనీయమని,నిస్వార్థపరుడని ,ఆర్థికంగా చాలా నిరుపేద కుటుంబ మని, ఆయన నిజాయితీ గల కార్యకర్త గా పనిచేశారని ప్రస్తుతం మత్స్యశాఖ డైరెక్టర్ గా వున్నారని అధైర్యపడవద్దని అండగా ఉంటానని హామీనిచ్చి ప్రజా సేవలో ముందుటానని.. ప్రజలకు సేవ చేయడం అంటే నాకు ఎంతో ఇష్టమని.. కొంత ఆర్థిక సహాయం అందించారు. త్వరలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, మరికంటి ఎల్లయ్య, తలారి గురవయ్య, చందు, వాసు, ప్రకాష్ తదితరులున్నారు.

ఏరియా జీఎంలతో సీఎండీ బలరామ్ వీడియో కాన్ఫరెన్స్..

హైదరాబాద్, ఆగష్టు 3 :దక్షిణ భారత ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని థర్మల్ పవర్ స్టేషన్ల డిమాండ్ మేరకు తగినంత సరిపడా బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందని? దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెలలో రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలని ఏరియా జీఎంలను కంపెనీ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు..

రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి , రవాణా

ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో 21.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం కాగా.. 20.94 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. జులై నెలలో కురిసిన వర్షాలకు ఉత్పత్తి గణనీయంగా తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రతి రోజు విలువైనదేనని?. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకువ డానికి రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా జరిగేలా చూడాలని కోరారు.

ఓవర్ బర్డెన్ తొలగించాలి..

అలాగే 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించేందుకు ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఓబీ లక్ష్యాలపై ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా ఉత్పత్తికి కొంత అంతరాయం ఏర్పడినప్పటికీ గనుల్లో నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించి ఉత్పత్తికి విఘాతం లేకుండా చూడాలన్నారు. ఒకవైపు వర్షాకాలంలో లోటును భర్తీ చేస్తూనే ఈ నెలలో ఇచ్చిన లక్ష్యాలను కూడా దాటి ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచించారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని సీఎండీ ఎన్.బలరాం స్పష్టం చేశారు. భూగర్భ గనులతోపాటు ఉపరితల గనుల్లో కూడా అధికారులు, సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తిని సాధిం చాలని పేర్కొన్నారు. అలాగే, ఉద్యోగు లు కూడా భద్రతా సూత్రాలను పాటి ంచాలని, తమను తాము రక్షించుకో వడం మరచిపోవద్దని, అసురక్షిత ప్రదేశాలను కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ఇఎం) డి సత్యనారా యణరావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్వికె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి. దేవేందర్, జీఎం (సీపీపీ) జక్కం రమేష్, జీఎం(సేఫ్టీ) సుభాని, జీఎం(ఎంపీ) సుబ్బారావు, కార్పొరేట్ జీఎంలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను సవరించాల్సిన అవసరం ఉంది : సీఎం పినరయి విజయన్

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటన యావత్తు దేశాన్ని తీవ్రగ్రాంతికి గురి చేస్తోంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 358 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ఘటనలో సహాయక చర్యలు చివరిదశలో ఉన్నాయని కేరళ సీఎం పినరయి విజయన్ తాజాగా వెల్లడించారు. ఇప్పటి వరకూ 215 మృతదేహాలను వెలికితీసినట్లు చెప్పారు

'కొండచరియలు విరిగిపడిన ఘటనలో సహాయక చర్యలు చివరి దశకు వచ్చాయి. ఇప్పటి వరకూ సహాయక బృందాలు ఘటనాస్థలం నుంచి 215 మృతదేహాలను వెలికితీశాయి. అందులో 98 మంది పురుషులు, 87 మంది మహిళలు, 30 మంది చిన్నారుల మృతదేహాలు ఉన్నాయి. 143 శరీర భాగాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకూ 148 మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించాం. ఈ ఘటనలో మొత్తం 504 మంది గాయాలతో ఆసుపత్రిలో చేరారు. అందులో 205 మంది డిశ్చార్జ్ అయ్యారు. మరో 82 మంది వయనాడ్, కోజికోడ్, మలప్పురం జిల్లాల్లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సుమారు 206 మంది ఈ విపత్తుల్లో గల్లంతయ్యారు' అని సీఎం వివరించారు. మరోవైపు ఘటనాస్థలం నుంచి 10,042 మందిని రక్షించినట్లు సీఎం తెలిపారు. వారందరినీ షెల్టర్ క్యాంపులకు తరలించినట్లు వెల్లడించారు.

వార్నింగ్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయాలి..

ఈ విపత్తు నేపథ్యంలో ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను సవరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వార్నింగ్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పూర్తిగా కొట్టుకుపోయిన చూరల్‌మలలో ప్రత్యేక టౌన్‌షిప్ భాగాన్ని నిర్మించాలని సీఎం విజయన్ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. చూరల్‌మలలో 100 ఇళ్ల నిర్మాణం చేపడతామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రకటించారని.. అదేవిధంగా 100 ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సైతం ముందుకొచ్చారని తెలిపారు. మరోవైపు విపత్తు నేపథ్యంలో బాధితుల సహాయార్థం కేరళ సీఎం డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ (అఓఆఖీఓ)కు విరాళాలు అందించిన సినీ నటులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలకు సీఎం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

శునకానందం పొందుతున్న టీడీపీ నాయకులు : మాజీ మంత్రి పేర్నినాని

అమరావతి, ఆగష్టు 3 : ఏపీలో వైసీపీ నాయకుల పై అక్రమ కేసులు, తప్పుడు ఆరోపణలు చేస్తూ టీడీపీ నాయకులు శునకానందం పొందుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు పేర్నినాని ఆరోపించారు. కూటమి చేస్తున్న మోసాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రజా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నూజివీడు జైలులో ఉన్న వైసీపీ కార్యకర్తలను శనివారం పరామర్శించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలను, నాయకులను లక్ష్యంగా చేసుకుని పాత కేసులను తిరగదోడి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల బాగోగులను పట్టించుకోకుండా వైసీపీ కార్యకర్తలను జైళ్లో పెడుతున్నారని ఆరోపించారు.

అమరావతి, అభివృద్ధి, సంపద సృష్టి అంటూ కాకమ్మ కబుర్లు చెబుతూ తెరచాటున మట్టి, ఇసుక దోపిడి, లేఅవుట్ల పేరుతో దోపిడి చేస్తున్నారని విమర్శించారు. వల్లభనేని వంశీపై అన్యాయంగా కేసు పెట్టారని ఆరోపించారు. అతడిని అరెస్టు చేయకముందే అరెస్ట్ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

అబద్ధాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఇవ్వాలి..

-వేముల ప్రశాంత్ రెడ్డి ఎద్దేవా

హైదరాబాద్, ఆగష్టు 3 :అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు.

కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించుకున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వేదని అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడించిందని అన్నారు.

అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్ధాలు చెప్పారని అన్నారు.

తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు..

-నగరపాలక కమిషనర్ రామలింగేశ్వర్ వెల్లడి

-రోడ్ సేఫ్టీ సబ్ కమిటీ సమావేశం

కర్నూల్ ఆగష్టు 3 : నగరంలో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక

కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. నగరపాలక కౌన్సిల్ హాలులో ట్రాఫిక్ సిఐ గౌతమి రెడ్డి, నగరపాలక పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి రోడ్డు సేఫ్టీ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. గతనెల 25న జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించారు.

వాటి అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, కలిగే ఆటంకాలకు పరిష్కారాలపై చర్చించారు. అలాగే మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, మద్దూర్ నగర్ నుండి సి.క్యాంపు వరకు రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ రూపకల్పన, చెక్‌పోస్ట్ నుండి నందికొట్కూరు రోడ్డుకు నగర సరిహద్దు వరకు రోడ్డు విస్తరణకు మార్కింగ్, ఫుట్ పాత్‌లపై తోపుడు బండ్ల తొలగింపు, వారి కోసం జోన్ల ఏర్పాటు, నిర్మాణాలు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా వాహనదారులు గుర్తించేలా బారియర్స్ ఏర్పాటు, 9 బస్‌షెటర్ల నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరో బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక తయారు అంశాలపైనా చర్చించి, వాటి అమలుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ పీ.వీ.రామలింగేశ్వర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈలు షాకీర్, శేషసాయి, డీసీపీ సంధ్య, ఏసీపీ మంజులత, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి అవినీతి, అక్రమాల గుట్టు రట్టుకు క్షేత్రస్థాయి పర్యటనలు : ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి, ఆగష్టు 3 : పుంగనూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అవినీతి, అక్రమాల గుట్టు రట్టు చేసేందుకు ఈనెల 5 నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపడుతున్నామని ఏపీ రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. పెద్దిరెడ్డి అవినీతి అక్రమాలు, భూముల దందాపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు.

చిత్తూరులో మూడు ఆర్టీసీ డిపోలకు చెందిన 17 కొత్త బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం అమలుపై పొరుగు రాష్ట్రాల్లో ఉన్న విధానాలను తెలుసుకునేందుకు అధ్యయనం చేస్తున్నామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తీసుకువస్తామన్నారు.

సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుకు సీఎం చంద్రబాబు , ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అధికారుల అధ్యయనం తరువాత ఇచ్చే నివేదికల ఆధారంగా ఏపీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తామని వివరించారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

ఆర్టీసీ సంస్థను గాడిలో పెట్టడంతోపాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడం కోసమే కొత్త బస్సులు తీసుకువస్తున్నామని అన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇక ఏపీలో విద్యుత్తు బస్సులు

అమరావతి, ఆగష్టు 3 : రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో కోలాహల పండుగ వాతావరణం నెలకొందని రాష్ట్ర రవాణా యువజన క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. చిత్తూరు ఆర్టీసీ బస్ డిపోలో 17 నూతన ఆర్టీసీ సర్వీసులను నేడు మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైనదని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత సుమారు 1400 బస్సులు ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయన్నారు. సుమారు 400 బస్సులు రోడ్ల మీదకి వచ్చాయన్నారు.

ఏ ఉద్దేశ్యంతో ఏపీఎస్ఆర్టీసీ ని స్థాపించారో గత అయిదేళ్ల నిర్వీర్యమైన సంస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ సక్రమంగా ప్రజలకు అందే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఇక. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ముఖ్యంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అతి త్వరలోనే మహిళలకు ఒక శుభవార్త చెబుతామని తెలిపారు. వచ్చే అయిదేళ్లల్లో ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీతో నడిచే బస్సులను తీసుకు వస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు ఎం ఎల్ ఏ లు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్, నగర మేయర్ అముద, జేసీ పి.శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్ టి సి ఆర్ఎం జితేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఏసీబీ వలలో తహశీల్దార్ తో సహా ముగ్గురు

-లంచావతారం శ్రీరాంపూర్ తహశీల్దార్ పట్టివేత

-ఆయనతో పాటు మరో ఇద్దరు కూడా..

కరీంనగర్, ఆగష్టు 3 : అవినీతి రెవెన్యూ అధికారులను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో మండవ ఎర్రికి చెందిన కాడం తిరుపతి నుండి కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహిద్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు దాసరి విష్ణు, డ్రైవర్ అంజాద్ లు పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులోని సర్వే నంబర్

645/అ లో 28 గుంటల భూమి కాడం మల్లయ్య పేరిట అన్ని ధ్రువపత్రాలు ఉన్నా కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడడంతో వివాదం నెలకొంది. పెండింగ్ మోటేషన్ కోసం ఎన్నోసార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మల్లయ్య కుమారుడు తిరుపతి తిరిగినా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో జిల్లా అధికారులను కలవగా గత నెల 23న మోటేషన్ పూర్తయింది. గతంలో పలుమార్లు వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణుకు ఫోన్ పే ద్వారా 15 వేల రూపాయలను తీసుకున్నారని, మరికొంత నగదు కావాలని తిరుపతిని రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయగా ఏసీబీ అధికారులను సంప్రదించారని తెలిపారు. ఈ మేరకు శనివారం తిరుపతి నుండి నగదు తీసుకుంటుండగా తాసిల్దార్ పాషా, వీఆర్ఏ మల్లేశం కుమారుడు విష్ణు, డ్రైవర్ అంజాద్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

స్మార్ట్ కిడ్జ్‌లో ఉత్సాహంగా స్నేహితుల దినోత్సవం

- ఫ్రెండ్షిప్ బ్యాండ్లతో వెల్లి విరిసిన స్నేహబంధం

ఖమ్మం, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): స్నేహ మాధుర్యాన్ని తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవాన్ని హుషారుగా నిర్వహించారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా ఫ్రెండ్షిప్ డే ను పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమ మిత్రులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ లు కట్టి మిఠాయిలు తినిపించి తమ స్నేహ బంధాన్ని చాటి చెప్పారు. వివిధ తరగతుల్లోని విద్యార్థులు తమ తమ మిత్రులతో కలిసి హుషారుగా స్నేహ బంధాన్ని ప్రతిబింబిస్తూ ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...స్నేహబంధం తో ఆత్మీయ అనుబంధాలు వెల్లి విరుస్తాయన్నారు. అమ్మ నాన్న, గురువు తర్వాత స్నేహితులే పలుసార్లు జీవితంలో మార్గ నిర్దేశకులుగా ఉంటున్నారని పేర్కొన్నారు. చిన్నతనంలో చిగురించిన స్నేహబంధం జీవితాంతం కొనసాగుతుందని తెలిపారు. కుల మతం వర్గ ప్రాంతీయ భేదాలకు అతీతంగా స్నేహం ఎల్ల కాలం నిలిచి ఉంటుందని వివరించారు. పాఠశాల విద్యార్థుల్లో స్నేహ మాధుర్య విలువను తెలియజేసేందుకు ఫ్రెండ్షిప్ డే ను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారిస్ ఒలింపిక్స్ కు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ ప్రభుత్వం తరపున ఒలింపిక్స్ కు ప్రతినిధులుగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మరియు అధికారుల బృందం. ఈ నెల 3 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పారిస్ ఒలింపిక్ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వ బృందం వెళ్తుంది. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మొదటి నుంచి రాజకీయాలతో పాటు క్రీడల పట్ల ఆసక్తితో ఉన్నారు..కరాటే లో బ్లాక్ బెల్ట్ అయిన మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుతం రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులుగా, జాతీయ కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఉన్నారు .ప్రతిష్టాత్మకమైన ఒలింపిక్స్ కు మహేష్ కుమార్ గౌడ్ వెళ్లడం పట్ల నిజామాబాద్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

మూడు నెలల్లోపే భూముల క్రమబద్ధీకరణ - మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఆగష్టు 3 :లక్షలాది కుటుంబాలకు లబ్దిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి ఎల్.ఆర్.ఎస్. పై శనివారం నాడు జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ను సీకరించింది ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు.

మొత్తం 25.70 లక్షల దరఖాస్తుల్లో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో పరిధిలో 13.69 లక్షలు మరియు గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటి పరిధిలో 1.35 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుదారులు సమస్య పరిష్కారం కొరకు నాలుగు సంవత్సరముల నుండి ఎదురుచూస్తున్నారు. ఈ దరఖాస్తులను అత్యంత ప్రాదాన్యతాక్రమములో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.

ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలి. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్ లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్కు) వెంటనే ఏర్పాటు చేసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ ఆథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు.

తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాలకు సన్నద్ధం కావాలి : టీటీడీ అడిషనల్ ఈవో

తిరుపతి, ఆగష్టు 3 :తిరుమల లో మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బం ధి సన్నద్ధం కావాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరిఆదేశించారు.

శనివారం తిరుమల లోని అన్నమయ్య భవన్‌లో ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్‌నెస్, లడ్డూ స్టాక్, అన్నప్రసాదం, దర్శనం, వసతి, టీటీడీ విజిలెన్స్, భద్రతా విభాగం భద్రతా ఏర్పాట్లపై తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం ఏర్పాట్లపై చర్చించారు.

బ్రహ్మోత్సవాల రోజుల్లో ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవాలు ఉంటాయని వివరించారు. గరుడ సేవ కోసం యాత్రికుల పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, అక్టోబర్ 7న రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8 అర్ధరాత్రి వరకు కొండపైకి ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐలు, శిశువులు ఉన్న తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు, అన్ని ఆర్జిత సేవలు, రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పదేళ్లలో హైదరాబాద్ కు కేంద్రం ఎంతో సాయం చేసింది

కేంద్ర సాయంపై అధికార పార్టీ ఒకే అంటే చర్చకు సిద్ధం - బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణకు పదేళ్లలో రూ.9 లక్షల 26 వేలకోట్లుఇచ్చిందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కేంద్ర సాయంపై అధికార పార్టీ ఒకే అంటే చర్చకు సిద్ధ మని ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్ కు కేంద్ర సాయం పైఆయన మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి రూ.26 వేల కోట్లు కేటాయించింది. ఇదిపూర్తయితే అనేకపరిశ్రమలు వస్తాయి. ఆర్ఆర్ఆర్ తెలంగాణ గేమ్ చేంజర్ గా మారుతుంది. యూపీ ఏహయాంలో తెలంగాణలోఏడాదికి 17 కిలోమీటర్లమేరరైల్వే లైన్ల నిర్మాణం.ప్రధాని మోదీజీ హయాంలో రూ.32 వేల కోట్లఖర్చుతో 1,645 కిలోమీటర్లమేరరైల్వేలైన్లనిర్మాణం జరుగుతోందన్నారు. హైదరాబాద్ మెట్రోకు రూ.1204 కోట్లనిధులు కేంద్రంకేటాయించింది. హైదరాబాద్ లో బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు.రూ.715 కోట్లతోసి కింద్రాబాద్ రైల్వేస్టేషన్అభివృద్ధి జరుగుతోంది. ఇది శంషాబాద్ విమానాశ్రాయంమాదిరిగా ఆధునీకరించబడుతోంది.చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఆధునికవసతులతోసిద్ధమవుతోంది. రూ.221 కోట్లవ్యయంతోశాటిలైట్ రైల్వేటెర్మినల్ అప్ గ్రేడ్ అవుతోంది. లింగంపల్లి-ఘట్కేసర్ మధ్య ఎంఎంటీఎస్ ప్రారంభమైంది. రూ. 343 కోట్లవ్యయంతో 22 కి.మీ. మేరవిస్తరించిన లైన్ తోపాటు ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థనుప్రధాని మోదీజీ ప్రారంభించారు.రాష్ట్రంలో 15 కొత్తరైల్వేలైన్లు, మరో 15 అదనపులైన్లు కలిపిమొత్తం 30 ప్రాజెక్టులకు రైల్వేశాఖ తుదిసర్వే మంజూరు చేసిందని తెలిపారు. 564 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు కురూ.12,408 కోట్లవ్యయమవుతుందనోకంద్రం అంచనా వేసింది. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుతో వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, యాదాద్రి, భువనగిరి, చిట్యాల, షాద్నగర్, షాబాద్ అనుసంధానమవుతాయి.తెలంగాణ అభివృద్ధిలో ఈప్రాజెక్టు గేమ్ చేంజర్ గా మారుతుంది. ఇలామొత్తం రూ.80వేల కోట్లతో తెలంగాణలో వివిధరైల్వే ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రణాళికల రూపకల్పన జరిగింది మొత్తం కార్యరూపం దాల్చితే తెలం గాణ రూపురేఖలే మారిపోతా యన్నారు.

సమాచారం వెంటనే అందించేలా ప్రభుత్వ శాఖలను ఆదేశించండి

- సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి కోరిన బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ బీసీ కమిషన్ వివిధ అధ్యయనాలలో భాగంగా కోరే సమాచారాన్ని, వివరాలను వెంటనే అందించి, సహకరించేలా ఆయా ప్రభుత్వ విభాగాలకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నాడు రాత్రి అసెంబ్లీ లో ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేసినట్లు, పలు పత్రాలు అందజేసినట్లు డాక్టర్ వకుళాభరణం తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల ను నిర్ణయించడానికి గాను ,అలాగే ప్రభుత్వం ఇచ్చిన టర్మ్ ఆఫ్ రెఫరెన్స్ మేరకు ఆయా ప్రభుత్వ విభాగాలను సమాచారం ఇవ్వాలని బీసీ కమిషన్ ఎప్పటికప్పుడు లేఖలను రాయడం జరుగుతుంది. త్వరగా కమిషన్ కు వివరాలు అందినట్లైతే నివేదికలను సకాలంలో అందజేయడానికి వీలుంటుంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం లోకల్ బాడీ ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది.ఈ నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశంపై అధికారులు, బీసీ కమిషన్ ఛైర్మన్ తో రెండు సార్లు సమావేశం నిర్వహించారు. త్వరగా కార్యచరణ ప్రణాళికలను ప్రభుత్వం కు అందచేయాలని కోరారు.ఈ దిశగా శుక్రవారం నాడు డాక్టర్ వకుళాభరణం కమిషన్ చేస్తున్న అధ్యయనం, తదితర అంశాలను ముఖ్యమంత్రిని కలిసి లిఖిత పూర్వకంగా పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

ప్రారంభమైన బీఎస్ఎన్ఎల్ 5జీ లోకి కన్వర్ట్ చేసే ప్రక్రియ

-బలపడుతున్న బీఎస్ఎన్ఎల్.. క్రమంగా పెరుగుతున్నదని సబ్‌స్క్రైబర్ల - కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

న్యూ ఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్ర ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ (బాఔఒ) సబ్‌స్క్రైబర్ల పునాది క్రమంగా పెరుగుతున్నదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పరిధిలో 4జీ సేవలు అందుబాటులో ఉన్నాయని, దాన్ని 5జీ లోకి కన్వర్ట్ చేసే ప్రక్రియ ప్రారంభమైందని కేంద్ర టెలికం శాఖ మంత్రి సింధియా శనివారం మీడియాతో చెప్పారు. ఆత్మ నిర్భర్ భారత్ ఇన్నియేటివ్ కింద స్వదేశీ టెక్నాలజీతో రూపుదిద్దుకున్న 4జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉందని తెలిపారు. త్వరలో బీఎస్ఎన్ఎల్ ద్వారా 4జీ సేవలు అందరికీ లభిస్తాయన్నారు.'రిలయన్స్ జియో, భారత్ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా 4జీ నెట్ వర్క్ సేవలు అందుబాటులోకి తెస్తున్నప్పుడు బీఎస్ఎన్ఎల్ లో 4జీ నెట్వర్క్ ఎందుకు తేవడం లేదని పలువురు ప్రశ్నించారు. చైనా, ఏ ఇతర విదేశీ కంపెనీ పరికరాలు వాడకుండా దేశీయంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నెట్ వర్క్ అభివృద్ధి చేయాలని ప్రధాని నిర్ణయం తీసుకున్నారు' అని సింధియా పేర్కొన్నారు. అందుకే స్వదేశీ పరిజ్ఞానంతోనే 4జీ నెట్వర్క్ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.తేజాస్ నెట్ వర్క్, సీ-డాల్, టీసీఎస్ వంటి భారతీయ సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా టవర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టినట్లు సింధియా తెలిపారు. అక్టోబర్ కల్లా 80 వేలు, మరో 21 వేలు వచ్చే ఏడాది మార్చి కల్లా ఇన్ స్టాల్ చేస్తామని తెలిపారు. 2025 మార్చి కల్లా లక్ష '4జీ నెట్ వర్క్' టవర్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా ఇంటర్నెట్ ద్వారా వేగంగా డేటా డౌన్ లోడ్, వాచింగ్ టెలివిజన్ తేలికవుతుందన్నారు. 4జీ నెట్వర్క్ పరిధిలోనూ 5జీ సేవలు వినియోగించుకోవచ్చునన్నారు. 5జీ సర్వీసుల కోసం టవర్లలో కొన్ని మార్పులు చేపట్టాల్సి ఉందని, త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.

ఆ రిజర్వాయర్లకు నీళ్లను విడుదల చేయాలి

- ఉత్తమ్ కు లేఖ రాసిన హరీష్ రావు

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ తెలిపారు. నీళ్లు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ రాశారు. ఒకవైపు రిజర్వాయర్లలో నీళు లేక మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తెలియజేశారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడ తగ్గి పోయిందని, కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన హరీష్ రావు కోర్కారు.

విజయవంతం చేద్దాం.. ఈ నెల 5 నుంచి స్వచ్ఛదనం-పచ్ఛదనం: బల్దియా కమిషనర్ ఆమ్రపాలి

హైదరాబాద్, ఆగష్టు 3 : ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆమ్రపాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణపై కమిషనర్ శుక్రవారం జోనల్ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పారిశుధ్యం, పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం 'స్వచ్ఛదనం -పచ్ఛదనం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని విభాగాల అధికారులతో కలిసి బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ మేరకు కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని కమిషనర్ పేర్కొన్నారు.

ఇందులో భాగంగానే ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఒకో రోజు ఒకో వినూత్న కార్యక్రమాన్ని నిర్దేశించిన నేపథ్యంలో ఆయా రోజుల్లో సంబంధిత కార్యక్రమాలను నిర్వహించి, సాయంత్రం 4 గంటల్లోపు నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు.

అంతర్గత బదిలీలకు ప్రత్యేక కమిటీ

బల్దియాలో అంతర్గత బదిలీలు అత్యంత పారదర్శకంగా జరిగేలా కమిషనర్ ఆమ్రపాలి పకడ్బందీ చర్యలు తీసుకోనున్నారు.

అవినీతి, ఆరోపణలు, సుదీర్ఘకాలం తిష్ట వేసిన ఉద్యోగులు బదిలీ కానున్నారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు కమిషనర్ ప్రత్యేక కమిటీని వేశారు. ఇందులో అదనపు కమిషనర్లు సత్యనారాయణ, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక ఉన్నారు.

దేశంలోనే హైదరాబాద్ బెస్ట్.. హైటెక్స్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో

-క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి



న్యూఢిల్లీ, ఆగష్టు 3 : దేశంలోనే హైదారాబాద్ బెస్ట్ నగరమని క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో -2024కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సభ్యులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, ఆవిష్కరణలను పెంపొందించేందుకు క్రెడాయ్ హైదరాబాద్ ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ఈ నెల 1న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జరిగిన సమావేశంలో నిర్మాణ రంగం, తెలంగాణ అభివృద్ధి, 2050 వరకు ప్రభుత్వ ఆలోచనలను ఏ విధంగా పరిగణలోకి తీసుకొని అభివృద్ధి చేయాలనే విషయమై చర్చించినట్లు చెప్పారు.

హైదరాబాద్‌ను టూరిజం, హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రేవంత్ ప్రభుత్వం ఉందన్నారు. సామాన్యుల కల సొంత ఇంటితో నెరవేరుతుందని, సామాన్యులను సైతం దృష్టిలో ఉంచుకొని వారికి అందుబాటు ధరలో నిర్మాణాలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో క్రెడాయ్ భాగస్వామ్యమవుతుందన్నారు. ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్‌గా ప్రభుత్వం గుర్తించిందని, బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయించిందని, ఈ ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఏర్పడుతుందని చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే కీలకమైన ప్రాంతీయ రింగ్ రోడ్డు డెవలప్‌మెంట్ కోసం రూ. 1525 కోట్లు, మెట్రో వాటర్‌వర్క్స్ రూ. 3385 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, ఓల్డ్ సిటీ మెట్రో పొడిగింపునకు రూ. 500 కోట్లు, మల్టీ మోడల్ రవాణా వ్యవస్థ కోసం రూ. 50 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఐబీబీసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ . ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు కోసం రూ. 200 కోట్ల బడ్జెట్‌లో కేటాయించడంతో సీయూఆర్ కవర్ చేయడంతో పాటు ఈ ప్రాంతంలో విపత్తు నిర్వహణ కోసం ఒక సమీకృత యూనిట్‌గా పనిచేస్తుందన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ మంత్రిత్వ శాఖను సంప్రదించి, రక్షణ భూమి బదిలీకి ఆమోదం పొందేందుకు చేసిన కృషికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు.

ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను సవరించాల్సిన అవసరం ఉంది : సీఎం పినరయి విజయన్

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటన యావత్తు దేశాన్ని తీవ్రగ్రాంతికి గురి చేస్తోంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 358 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ఘటనలో సహాయక చర్యలు చివరిదశలో ఉన్నాయని కేరళ సీఎం పినరయి విజయన్ తాజాగా వెల్లడించారు. ఇప్పటి వరకూ 215 మృతదేహాలను వెలికితీసినట్లు చెప్పారు.

'కొండచరియలు విరిగిపడిన ఘటనలో సహాయక చర్యలు చివరి దశకు వచ్చాయి. ఇప్పటి వరకూ సహాయక బృందాలు ఘటనాస్థలం నుంచి 215 మృతదేహాలను వెలికితీశాయి. అందులో 98 మంది పురుషులు, 87 మంది మహిళలు, 30 మంది చిన్నారుల మృతదేహాలు ఉన్నాయి. 143 శరీర భాగాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకూ 148 మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించాం. ఈ ఘటనలో మొత్తం 504 మంది గాయాలతో ఆసుపత్రిలో చేరారు. అందులో 205 మంది డిశ్చార్జ్ అయ్యారు. మరో 82 మంది వయనాడ్, కోజికోడ్, మలప్పురం జిల్లాల్లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. సుమారు 206 మంది ఈ విపత్తుల్లో గల్లంతయ్యారు' అని సీఎం వివరించారు. మరోవైపు ఘటనాస్థలం నుంచి 10,042 మందిని రక్షించినట్లు సీఎం తెలిపారు. వారందరినీ షెల్టర్ క్యాంపులకు తరలించినట్లు వెల్లడించారు.

ఈ విపత్తు నేపథ్యంలో ముందస్తు హెచ్చరికల వ్యవస్థలను సవరించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వార్నింగ్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయాలన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పూర్తిగా కొట్టుకుపోయిన చూరల్‌మలలో ప్రత్యేక టౌన్‌షిప్ భాగాన్ని నిర్మించాలని సీఎం విజయన్ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. చూరల్‌మలలో 100 ఇళ్ల నిర్మాణం చేపడతామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రకటించారని.. అదేవిధంగా 100 ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సైతం ముందుకొచ్చారని తెలిపారు. మరోవైపు విపత్తు నేపథ్యంలో బాధితుల సహాయార్థం కేరళ సీఎం డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ కు విరాళాలు అందించిన సినీ నటులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలకు సీఎం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రాత్రంతా ఏనుగుల మందే మా కుటుంబాన్ని కాపాడింది.. వయనాడ్ బాధితురాలు..!

న్యూఢిల్లీ, ఆగష్టు 3 : లోని వయనాడ్ జిల్లాలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటికే 350కి పైగా మృతదేహాలను రెస్క్యూ టీమ్స్ వెలికి తీశాయి. మరో 250 మంది ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాలేదు. దాంతో వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదం నుంచి బయటపడిన సుజాత అనిసంచిర అనే మహిళ తన కుటుంబాన్ని ఏనుగుల మంద కాపాడిన విషయాన్ని మీడియాతో పంచుకున్నారు.

'మాది చూరల్‌మాలా గ్రామం. ఆ రోజు రాత్రి అకస్మాత్తుగా వరద వచ్చింది. ఒకవైపు నుంచి కొండచరియలు దొర్లి వచ్చాయి. వరదలో మా ఇల్లు కొట్టుకుపోయింది. భయంతో మేం ప్రాణాలు కాపాడుకునేందుకు కొండపైకి వెళ్లాం. అక్కడ చిమ్మచీకటిగా ఉంది. ఏమీ కనిపించడం లేదు. కొద్ది నిమిషాలకు తేరిపార చూస్తే మా పక్కనే ఏనుగుల మంద ఉన్నది. వాటికి మాకు ఒక మీటర్ దూరం మాత్రమే ఉన్నది. ఒక్కసారిగా గుండె గుబేల్‌మన్నది. కిందకు వెళ్తే వరదలు. పైన ఉంటే ఏనుగులు.' అంటూ ఆమె తమ పరిస్థితిని వెల్లడించారు.

ఇంకా ఆమె కొనసాగిస్తూ.. 'మాకు ఏం చేయాలో అర్థం కాలేదు. భయపడుతూనే ఏనుగులను వేడుకున్న. 'మమ్మల్ని ఏమి చేయవద్దు. ఈ రాత్రికి ఇక్కడే ఉండనివ్వండి.' అని చేతులెత్తి మొక్కుకున్నా. ఏనుగులు కూడా వరద ప్రవాహాన్ని చూసి భయంగానే కనిపించాయి. మమ్మల్ని అర్థం చేసుకున్నాయి. అందుకే తెల్లవారేదాకా మాకు కాపలాగా ఉన్నాయి. రాత్రంతా వాటి కాళ్ల దగ్గరే మేం ఉన్నాం. రెస్క్యూ టీమ్స్ వచ్చే వరకు అవి మా పక్కనే ఉన్నాయి' అని సుజాత చెప్పారు.

రైలు ఇంజిన్ పైకి ఎక్కి బాలుడి హల్‌చల్.. నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్ రైలు

అమరావతి, ఆగష్టు 3 :మతిస్థిమితం లేని బాలుడు చర్య వల్ల పెను ప్రమాదం తప్పింది.

రైలు ఇంజిన్‌పైకి ఎక్కిన బాలుడికి పైన విద్యుత్ లైన్లతో ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో 15 నిమిషాల పాటు రైల్వే పోలీసులు, ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. వివరాలకు వెళ్తే ..

గూడురునుంచి విజయవాడ వెళ్తున్న ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం బాపట్ల రైల్వే స్టేషన్ కు చేరుకుంది. అప్పటికే ప్లాట్‌ఫాం వద్ద ఉన్న మతిస్థిమితం లేని బాలుడు ఒక్కసారిగా రైలు ఇంజిన్‌పైకి ఎక్కాడు. విద్యుత్ లైన్లు తగిలి ప్రమాదం జరుగవచ్చన భయంతో రైలు సిబ్బంది అప్రమత్తమై వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

అనంతరం 15 నిమిషాల పాటు బాలుడిని రైల్వే పోలీసులు బతిమిలాడి, చివరకు బలవంతంగా కిందకు దించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం అతడిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. బాలుడు కోల్‌కత్తాకు చెందిన వాడిగా గుర్తించామని, ఆ బాలుడికి మతిస్థిమితంలేదని పోలీసులు తెలిపారు.

బాలుడి చర్య వల్ల రైలు దాదాపు 30 నిమిషాల పాటు స్టేషన్‌లోనే నిలిచిపోయింది.

నిర్మలా జాగ్గా రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన పుష్పా నగేష్ యాదవ్

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్): టిజిఐఐసి ఛైర్పర్సన్. నిర్మలా జాగ్గా రెడ్డిని రామచంద్రాపురం 112 డివిజన్ కార్పొరేటర్ పుష్పా నగేష్ యాదవ్ , ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ జె.మవీన్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీటర్ జైపాల్ , సతీష్ తదితరులు మర్యాదపూర్వకంగా వారి కార్యాలయ మునందు కలిసి అభినందనలు తెలిపారు..

రాష్ట్రంలోని పీజీ డెంటల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స);రాష్ట్రంలోని పీజీ డెంటల్ సీట్ల భర్తీకి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ ఎండీఎస్-2024లో అర్హత సాధించిన వారు దరఖాస్తుకు అర్హులని పేర్కొంది. ఎండీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో ఈ నెల 4న ఉదయం 8 గంటల నుంచి 8న సాయంత్రం 5 గంటల వరకు దర

సమగ్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టం అమలుచేయాలి

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలోని

వ్యవసాయ కార్మికులకు గ్రామీణ కూలీలకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

శనివారం రోజున స్థానిక బింగి మహేష్ ఫంక్షన్ హాలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ రాజకీయ శిక్షణ తరగతులను చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు

ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం కృషిచేయాలని, అందులో భాగంగానే వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల భృతి చెల్లించాలని, ఆసరా పెన్షన్ మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజు వారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులతో పాటు సమ్మర్ అలవెన్స్ వెంటనే విడుదల మున్సిపాలిటీ లలో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేయాలని అన్నారు. గ్రామాల్లో చాలా సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఇండ్లు మంజూరి చేయకపోవడం వల్ల ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని,అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించి ఉన్న ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణి చేయాలని అన్నారు. ప్రస్తుత పాలకులు వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూలీ బందు పథకం అమలు చేయాలని, ఎన్నికల గ్యారంటీ లలో భాగంగా ఇండ్లు లేని పేదలకు గృహ జ్యోతి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వడమే కాకుండా ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సాగు భూమి లేని వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ భూములను పంపిణి చేయాలన్నారు. లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పోరాటలు చేస్తామని చాడ వెంకటరెడ్డి హేచ్చరించారు.

క్లాసుల ప్రారంభ సూచికగా జాతీయ కార్యవర్గ సభ్యులు కార్మిక జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. కాంతయ్య, నక్క బాలమల్లేష్ రాష్ట్ర నాయకులు కొయ్యడ సృజన్ కుమార్, తాటి వెంకటేశ్వర్లు, జంగయ్య, యేసు, లింగారెడ్డి ఎగుర్ల మల్లేశం,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

డిలక్స్ బస్సులలో మహిళ ప్రయాణికులకు గిఫ్ట్ స్కీంలు

-ఏఎస్పీ చేతులమీదుగా ముగ్గురికి బహుమతులు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): డీలక్స్ బస్సులలో మహిళా ప్రయాణికులకు గిఫ్ట్ స్కీంలలో భాగంగా నిర్వహించిన లక్కీ డ్రాలో రేగూరి సుజాత, అఖిల, రమ్యలకు విశాల షాపింగ్ మాల్ వారి సౌజన్యంతో

శనివారం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ప్రతి 15 రోజులకు ఒకసారి గిఫ్ట్ స్కీములు ప్రవేశపెట్టగా, డీలక్స్ బస్సులో ప్రయాణం చేసిన మహిళా ప్రయాణికులు వారు తీసుకున్న టికెట్ వెనుక వారి పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన లక్కీ డిప్ బాక్స్ లో వేయాల్సివుంటుందని తెలిపారు. తదుపరి లక్కీ డ్రా ద్వారా ఎన్నికైన మహిళలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి శ్రీనివాస్, వేములవాడ ట్రాఫిక్ సూపర్వైజర్ సత్యనారాయణ, ఆఫీస్ సూపరిండెంట్ సత్యనారాయణ, పీఆర్వో శ్రీనివాస్ యాదవ్, బస్ పాస్ శ్రీనివాస్, ఎస్ఎం మల్లేశం, డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు.

హిమాచల్ ప్రదేశ్ ను అతలాకుతలం చేశాయి మెరుపు వరదలు

-వరదలకు పూర్తిగా కొట్టుకుపోయిన సమేజ్ గ్రామం..మిగిలింది ఒక్క ఇల్లు మాత్రమే

సిమ్లా ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మెరుపు వరదలు హిమాచల్ ప్రదేశ్ ను అతలాకుతలం చేశాయి. కులులోని నిర్మండ్ బ్లాక్, మాలానా, మండి జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్ కారణంగా బుధవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దాంతో ఇండ్లు, పాఠశాలలతో పాటు ఆసుపత్రులు సైతం దెబ్బతిన్నాయి. ఈ వరద విలయానికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. దాదాపు 50 మందికిపైగా గల్లంతయ్యారు. పది మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ వరదలకు సమేజ్ గ్రామం పూర్తిగా కొట్టుకుపోయింది ఒక్క ఇల్లు మాత్రమే మిగిలింది.గ్రామం కొట్టుకుపోయిన తీరును అనితా దేవి అనే మహిళ కళ్లకు కట్టినట్లు వివరించారు. 'బుధవారం రాత్రి మేం నిద్రిస్తున్నాం. ఆ సమయంలో భారీగా శబ్దం వినిపించింది. మా ఇల్లు ఒక్కసారిగా కుదుపులకు లోనైంది. దీంతో మేం నిద్రలోంచి లేచి బయటకు వెళ్లి చూసేసరికి ఊరు మొత్తం కొట్టుకుపోయింది. భయంతో మేమంతా వెంటనే గ్రామంలోని భగవతి కాళీ మాత ఆలయం వద్దకు చేరుకున్నాం. రాత్రంతా అక్కడే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపాం. ఈ విధ్వంసంలో మా ఇల్లు మాత్రమే మిగిలింది. మిగతావన్నీ కళ్ల ముందే కొట్టుకుపోయాయి' అంటూ భావోద్వేగంతో వివరించింది.మరో బాధితుడు బక్షి రామ్ మాట్లాడుతూ.. 'నా కుటుంబ సభ్యులు దాదాపు 14 నుంచి 15 మంది వరదలో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున 2 గంటలకు నాకు వరద వార్త అందింది. ఆ సమయంలో నేను ఊర్లో లేను. రాంపూర్‌లో ఉన్నాను కాబట్టి ప్రాణాలతో బయటపడ్డాను. తెల్లవారుజామున 4 గంటలకు ఇక్కడకు వచ్చాను. అప్పటి నుంచి గల్లంతైన నా కుటుంబ సభ్యుల కోసం వెతుకుతున్నాను. ఒక్కరైనా సజీవంగా ఉంటారని ఆశిస్తున్నాను' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం.. కులు, మండి, సిమ్లా ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ కారణంగా వరదలు సంభవించాయి. ఈ వరదలకు సుమారు 53 మంది గల్లంతయ్యారు. ఇక ఇప్పటి వరకూ ఆరు మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వరదల కారణంగా 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయి. పలు గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని డీడీఎంఏ ప్రత్యేక కార్యదర్శి డీసీ రాణా తెలిపారు.

ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత..

హైదరాబాద్, ఆగష్టు 3 : ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి (84) ఇక లేరు. ఆమె ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఢిల్లీలోని అపోలో ఆసుప్రతిలో కన్నుమూశారు. యామినీ కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లె. ఆమె ప్రముఖ భారతీయ నర్తకిగా ఖ్యాతిని పొందారు. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాల్లో నిష్ణాతురాలు. కర్ణాటక సంగీతం సైతం నేర్చుకొని పాటలు పాడుతూ నృత్య ప్రదర్శనలు ఇచ్చింది. మదనపల్లిలో 1940వ సంవత్సరం డిసెంబరు 20న జన్మించింది. ఆమె తండ్రి కృష్ణమూర్తి సంస్కృత పండితుడు. తాత ఉర్దూ కవి.

ఆమె కుటుంబం తమిళనాడులోని చిదంబరంలో స్థిరపడింది. భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం సంపాదించిన యామిని 1957లో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చింది. అప్పటి నుంచి దేశ, విదేశాల్లో వేలాదిగా ప్రదర్శనలిచ్చారు. యామినీ కృష్ణమూర్తి తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా పని చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నృత్య కేంద్రం స్థాపించి పలువురికి శిక్షణ ఇచ్చారు. ఆమెకు భారతీయ కళారంగానికి చేసిన సేవకు కేంద్రం తొలిసారిగా 1968లో పద్మశ్రీతో సత్కరించింది. 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలను అందింది. అలాగే, 1977లో సంగీతనాటక అకాడమీ అవార్డును సైతం అందుకున్నారు

కోర్టులోనే అల్లుడిని చంపిన మామ..! నిందితుడు రిటైర్డ్ పోలీస్..!

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :చండీగఢ్ జిల్లా కోర్టు ఆవరణలో శనివారం మధ్యాహ్నం కాల్పులు చోటు చేసుకున్నాయి. నీటి పారుదలశాఖ అధికారి హర్‌ప్రీత్‌ని ఆయన మామ కాల్చి చంపారు. నిందితుడిని పంజాబ్ పోలీస్ రిటైర్డ్ ఏఐజీ మల్విందర్ సింగ్ సిద్ధూగా గుర్తించారు. వివాదం కేసులో రెండు పార్టీలు కోర్టుకు వచ్చిన సందర్భంలో కాల్పులు జరిగాయి. నిందితుడి న్యాయవాదులు, అక్కడే ఉన్న పలువురు వెంటనే నిందితుడిని పట్టుకొని ఓ గదిలో బంధించారు. హర్‌ప్రీత్‌ని వెంటనే ఆసుపత్రికి కారులో వీజీఐకి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితుడి నుంచి తుపాకీ స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేశారు. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగిందని పోలీసులు తెలిపారు. హర్‌ప్రీత్ అతని భార్య డాక్టర్ అమితోజ్ కౌర్ మధ్య వివాదం నడుస్తున్నది.

ఈ 2023 నుంచి ఇద్దరి మధ్య విడాకుల కేసు కొనసాగుతుండగా.. ఈ క్రమంలో ఫ్యామిలీ కోర్టుకు హాజరయ్యారు. తాజాగా నాలుగోసారి ఫ్యామిలీ కోర్టుకు హాజరయ్యారు. హర్‌ప్రీత్ సింగ్‌పై కాల్పులు జరిపిన సమయంలో అతని తల్లిదండ్రులు సైతం అక్కడే ఉన్నారని పోలీసులు తెలిపారు. నాలుగు రౌండ్ల పాటు కాల్పులు జరిగాయని.. ఇందులో రెండు తూటాలు హర్‌ప్రీత్ సింగ్ కడుపు, తొడ భాగంలో తగిలినట్లు తెలిపారు. నిందితుడి మల్లింగ్ సింగర్‌పై సెక్టార్ 36 పోలీస్‌స్టేషన్లో బీఎన్ఎస్ సెక్షన్ 103(1) ఆయుధాల చట్టంలోని 25, 27, 54,59 సెక్షన్‌ల కింద కేసు నమోదైంది. కోర్టు కాంప్లెక్స్‌లో కాల్పులు చోటు చేసుకోవడం భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. నిందితుడు భవనంలోకి వచ్చిన సమయంలో భద్రతా సిబ్బంది అతన్ని తనిఖీ చేయడంలో విఫలమయ్యారని, భద్రతా ప్రోటోకాల్‌లో లోపాలు వెలుగు చూశాయి. సంఘటన జరిగిన చోట సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయలేదనే తెలుస్తున్నది.

కమలా హారిస్‌తో డిబేట్‌కు ఓకే చెప్పిన ట్రంప్

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఈ ఏడాది నవంబర్ 5న జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగుతున్నారు. అదేవిధంగా డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ పేరు కూడా ఖరారైంది. ఈ నేపథ్యంలో కమలా హారిస్‌తో ముఖాముఖి చర్చకు ట్రంప్ ఓకే చెప్పారు.

సెప్టెంబర్ 4న వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌తో ప్రెసిడెన్షియల్ డిబేట్ నిర్వహించాలని ఫాక్స్ న్యూస్ చేసిన ప్రతిపాదనకు ట్రంప్ అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించారు.

సెప్టెంబర్ 4 బుధవారం నాడు కమలా హారిస్‌తో డిబేట్ చేయడానికి ఫాక్స్ న్యూస్ చేసిన ప్రతిపాదనకు తాను అంగీకరించినట్లు ట్రంప్ తెలిపారు. గతంలో ఏబీసీలో బైడెన్‌తో చర్చ జరిగిందని గుర్తు చేశారు. అయితే, ఆ డిబేట్ అనంతరం బైడెన్ అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు పేర్కొన్నారు.

కాగా, జూన్ 27న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రాట్ల అభ్యర్థి జో బైడెన్ మధ్య డిబేట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ చర్చలో ఇరువురు నేతలూ ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ఇక ఈ డిబేట్‌లో ట్రంప్‌దే పైచేయిగా కనిపించింది. దీంతో బైడెన్‌కు సొంత పార్టీ నుంచే విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత అధ్యక్ష రేసు నుంచి తాను వైదొలుగుతున్నట్లు బైడెన్ ప్రకటించారు.

అదే సమయంలో డెమోక్రాట్ల అభ్యర్థిగా ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ బరిలోకి వచ్చారు. ఈ క్రమంలో ట్రంప్‌తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని కూడా ప్రకటించారు. కానీ ట్రంప్ మాత్రం అందుకు అంగీకరించలేదు. డెమోక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని అధికారికంగా నిర్ణయించే వరకూ వేచి చూస్తానని వెల్లడించారు. ఈ క్రమంలో నిన్న కమలా హారిస్‌ను అధ్యక్ష అభ్యర్థిగా డెమోక్రాటిక్ పార్టీ ఖరారు చేసింది. దీంతో హారిస్‌తో డిబేట్‌కు ట్రంప్ సై అన్నారు.

హమాస్ రాజకీయవేత్త ఇస్మాయిల్ హనియా హత్య నేపథ్యంలో..

ఇజ్రాయిల్‌పై దాడికి సిద్ధమవుతున్న ఇరాన్

ఈ వారాంతంలో భారీ అటాక్ చేసే అవకాశాలు మధ్యప్రాశ్చ్య ప్రాంతంలో యుద్ధ నౌకలను మోహరిస్తున్న అమెరికా

న్యూఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: హమాస్ రాజకీయవేత్త ఇస్మాయిల్ హనియా హత్య నేపథ్యం లో.. ఇజ్రాయిల్‌పై దాడికి ఇరాన్ సిద్ధమవుతున్నది. ఈ వారాంతంలో భారీ అటాక్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రాశ్చ్య ప్రాంతంలో యుద్ధ నౌకలను అమెరికా మోహరిస్తున్నది. టెహ్రాన్ చేపట్టే దాడులను తిప్పికొట్టేందుకు అమెరికా ప్లాన్ వేస్తున్నట్లు తెలుస్తోంది. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధనౌకలు, ఫైటర్ జెట్స్‌ను అమెరికా మోహరిస్తున్నది. అమెరికా సిబ్బందిని, ఇజ్రాయిల్‌ను డిఫెండ్ చేయాలన్న ఉద్దేశంతో పెంటగాన్ ఈ చర్యలకు దిగింది. బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ క్రూయిజర్లు, డెస్ట్రాయర్లను కూడా అమెరికా మోహరిస్తున్నట్లు పెంటగాన్ అధికారులు చెప్పారు.

భారతీయులకు అడ్వైజరీ..

టెల్ అవివ్‌లో ఉన్న ఇండియన్ ఎంబసీ శుక్రవారం ఓ అడ్వైజరీ రిలీజ్ చేసింది. భారతీయులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సేఫ్టీ ప్రోటోకాల్స్‌కు కట్టుబడి ఉండాలని పేర్కొన్నది. ఎంబసీకి చెందిన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో అడ్వైజరీ పోస్టు చేశారు. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ ప్రకటన జారీ చేశారు. ఇద్దరు సీనియర్ హమాస్ నేతలతో పాటు హిజ్‌బుల్లా కమాండర్‌ను కూడా చంపిన ఘటన నేపథ్యంలో భారతీయ ఎంబసీ ఈ ప్రకటన ఇచ్చింది. టెలిఫోన్ నెంబర్లను కూడా రిలీజ్ చేశారు.

పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో సూర్య నారాయణ రెడ్డి కుటుంబాన్ని, రాజుపేటలో విజయ రెడ్డి కుటుంబాన్ని, జుజ్జుల్ రావుపేటలో శేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబాలను, కూసుమంచిలో చెన్ను వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చా రు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పొంగులే టి శీనన్న నిరుద్యోగ కానుక ఉచిత క్యాంపు పోస్టర్ ను రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నేల కొండపల్లి మండలంలో చావా లెనిన్ బాబు దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. అనంతనగర్ లోని గురుకుల పాఠశాలలో పియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిశారు.

పట్టు నూలు అంశంపై అల్ఫోర్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

కరీంనగర్, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి) అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులు పట్టు నూలు అనే పాఠ్యాంశాన్ని ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకున్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులు కొత్తపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు వస్త్ర తయారీ విధానం, ముడి సరుకు రంగుల అద్దకం, మరమగ్గాల గురించి తెలుసుకున్నారు. చేనేత కార్మికుల కష్ట నష్టాలను గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. వస్త్రం ఉత్పత్తి జరిగిన కొనుగోలు లేకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాక, ఇబ్బందులకు గురవుతున్నామని, కార్మికుల మాటల్లో విద్యార్థులు తెలుసుకున్నారు. ఇలాంటి క్షేత్ర పర్యటనలద్వార మేము స్వయంగా వీక్షించి తెలుసుకోవడం చాలా ఆనందకరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని జిఆర్ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఇటీవల మరణించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపా దేవి సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని, వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేడిపల్లి సత్యంకు మనోధైర్యం కల్పించారు.

మై వేములవాడ ట్రస్ట్ పిలుపుకు స్పందన

-పేదింటి అమ్మాయి వివాహానికి దాతలు చేయూత

-ఏఎస్పీ శేషాద్రిని చేతులమీదుగా ఆర్థిక సాయం అందజేత

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3 :(నేటినిజం ప్రతినిధి): ఈనెల 9న పేదింటి అమ్మాయి వివాహం జరగ నుండడంతో పెళ్లికూతురు తల్లి కోసిని లక్ష్మి ట్రస్టును సంప్రదించగా ట్రస్టు, ఇతర గ్రూపులలో పోస్ట్ చేయగా దాతలు స్పందించి పట్టుచీర, 50కిలోల బియ్యం, 25వేల రూపాయలు విరాళాల రూపంలో అందించగా శనివారం రోజున పెళ్లికూతురు తల్లి లక్ష్మికి ఏఎస్పీ శేషాద్రిని చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వహకులు తెలియజేశారు.

ట్రస్టు సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసిన 24 గంటల్లో స్పందించి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, తోట రాజు, నంది సాయికుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.